
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

జగిత్యాల

గురువారం | 31-8-2017



సంక్షేమంలో ముందుకు..

జగిత్యాల జిల్లా సంక్షేమ పథకాల అమలులో విజయవంతంగా ముందుకు సాగుతోంది. అధికారులంతా కలిసికట్టుగా పనిచేస్తూ జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువస్తున్నారు. స్వచ్ఛభారత్‌లో కార్యక్రమంలో 36 గంటల్లో 820 మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛ జగిత్యాల కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఎస్సెస్సీ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటిస్థానం, 100శాతం గుడుంబా నిషేధం, సాదాబైనామాల పరిష్కారం, ప్రాజెక్టులకు భూ సేకరణలో అధికారులు విస్తృతంగా కృషి చేస్తూ గుర్తింపు తీసుకువస్తున్నారు.



- 10 పథకాల్లో రాష్ట్రంలోనే జగిత్యాల టాప్
- ఐఎస్ఎల్, సాదా బైనామా, రికార్డుల శుద్ధీకరణలో ప్రథమం
- ఎస్సెస్సీ ఫలితాల్లోనూ రాష్ట్రంలో మొదటిస్థానం
- వరిధాన్యం కొనుగోళ్లలో జగిత్యాలకు రాష్ట్రస్థాయి గుర్తింపు

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

9

సీపీఎస్ రద్దు చేయాలి

- టీఎన్జీవో ఆధ్వర్యంలో నిరసన
- మోటార్ సైకిల్‌ర్యాలీ

20



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు



ఉల్లి ఘాటు..!

- మహారాష్ట్రలో భారీ వర్షాలతో నిలిచిపోయిన రవాణా
- రూ.26కు చేరిన కిలో ఉల్లి ధర
- కొనాలంటే ఇబ్బందులు పడుతున్న సామాన్యులు

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

9

సమస్యలు చర్చించకుండానే

ముగిసిన జడ్పీ సమావేశం

- ఎజెండాలో 30 అంశాలు, చర్చించినవి 2 అంశాలు
- సభను అర్ధంతరంగా నిలిపివేశారు
- సీఎల్పీ ఉపనేత ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

3

గోదావరికి పెరిగిన వరద

- ధర్మపురి వద్ద పుష్కర స్నానఘట్టాలకు చేరిన ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ - ధర్మపురి

9



ధర్మపురి వద్ద గోదావరి ప్రవాహం

నిత్యం స్కూల్ బస్సుల తనిఖీలు

● వై. కొండల్‌రావు, జిల్లా రవాణాశాఖ అధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని స్కూల్ బస్సులను నిత్యం తనిఖీలు చేస్తూ ఫిట్‌నెస్ బస్సులపై కేసుల నమోదు చేస్తున్నాం. ఇతర అవసరాలకు స్కూల్ బస్సులను వినియోగిస్తే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నాం. జిల్లావ్యాప్తంగా 169 స్కూల్ బస్సులు ఉండగా అందులో 30 ఫిట్‌నెస్ లేని వాటిగా గుర్తించాం. అలాగే మరో 26 బస్సులు పనికి రాకుండా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ఆరు నెలలకొకసారి పాఠశాల యజమానులతోపాటు డ్రైవర్లకు శిక్షణ అందిస్తున్నామని జిల్లా రవాణాశాఖ అధికారి వై కొండల్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో స్కూల్ బస్సులు ఎన్ని నడుస్తున్నాయి..?

అధికారి: జిల్లా పరిధిలో 169 స్కూల్ బస్సులు ఉండగా అందులో 26 బస్సులు పనికి రాకుండా ఉండగా 30బస్సులకు ఫిట్‌నెస్ లేకపోవడంతో యజమానులకు నోటీసులు అందించి ఆర్సీలను తొలగించాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సులను తనిఖీలు చేస్తున్నారా.. ?

అధికారి : జిల్లావ్యాప్తంగా రోడ్డు రవాణాశాఖ అధికారుల బృందం పర్యటిస్తూ ప్రతివారం స్కూల్ బస్సులను తనిఖీలు చేస్తూ డ్రైవర్లకు సూచనలు, సలహాలు అందిస్తున్నాం. ఆర్టీసీ నిబంధనల ప్రకారం బస్సులో పిల్లలను ఎక్కించుకొని తీసుకుపోవడంతో పాటు నిబంధనలను పాటించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎన్ని బస్సులను సీజ్ చేశారు.?

అధికారి : జిల్లాలో కండీషన్ లేని మూడు బస్సులను సీజ్ చేయడంతోపాటు బడిపిల్లల కోసం వినియోగించే బస్సుల్లో ఇతర అవ సరాల కోసం వినియోగిస్తున్న మరో మూడు బస్సులను పట్టుకొని కేసులు నమోదు చేశాం. దీంతోపాటు రూ.లక్ష 50వేల వరకు జరిమానా విధించాం. 20 బస్సులపై ఓవర్‌లోడ్‌తో పాటు చిన్న కేసులను నమోదు చేసి జరిమానా విధించాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల్లో ఉండాల్సిన నిబంధనలు ఏమిటి.?

అధికారి : స్కూల్ బస్సుల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పరికరాలు అందుబాటులో ఉండాలి. ఫస్ట్‌ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక యంత్రం, రైలింగ్, ఎమర్జెన్సీ ద్వారం, బస్సు చుట్టూ పిల్లల చిత్రాలు అన్ని రకాల ఇండికేటర్లు, లైట్లు, హ్యాండ్‌బ్రేక్‌లతో పాటు విద్యార్థులు కూర్చునేందుకు సీట్లు ఉండాలి.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల నిర్వహణపై శిక్షణ అందిస్తున్నారా.?

అధికారి : ప్రైవేట్ పాఠశాలల యజమానులు, డ్రైవర్లకు ప్రతి ఆరునెలలకొకసారి శిక్షణ అందించడంతో పాటు బస్సుల్లో ఉండే సౌకర్యాలతో పాటు నడిపే విధానాలపై శిక్షణ ఇస్తున్నాం. ఐదు సంవత్సరాలు అనుభవం ఉన్న డ్రైవర్లనే పెట్టుకునే విధంగా చూస్తున్నాం.

ఉద్యోగ పర్వం

ఆరోగ్య భద్రత



● ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వ అండ
● వెల్‌నెస్ సెంటర్లు మరిన్ని పెంచితే ప్రయోజనం
● హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాలు
● రీయింబర్స్ కంటే ఉత్తమమైనది..

ఇల్లంతకుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంప్లాయిమెంట్ హెల్త్‌స్కీమ్ (ఈహెచ్‌ఎస్) పథకం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు పెన్షనర్లు, వారి కుటుంబసభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించారు. ఈ హెల్త్‌కార్డులు ఉన్నవారికి కార్పొరేట్ ఆసుపత్రిలో నగదురహితంగా వైద్యం అందిస్తారు. ఈ విధానంపై అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం 2013 లో మార్గదర్శకాలు జారీచేసింది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దీనిని మరింత పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉద్యోగ, ఉపా ధ్యాయ, పెన్షనర్ల వేతనం నుంచి ఎలాంటి రుసుము చెల్లించకుండానే పూర్తినగదు రహిత చికిత్స చేసే విధంగా 26-03-2015న జీవో 24ను తీసువచ్చారు. ఈ విధానంలో మొదట ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించుకోవాలి. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలి. ఈ పథకాన్ని అమలు చేసే బాధ్యతలను ఆరోగ్యశ్రీ హెల్త్‌ట్రస్ట్‌కు ప్రభుత్వం అప్పగించింది. ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారితో పాటు కుటుంబసభ్యులకు ఈ పథకం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారు. కుటుంబంలో భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగులు అయితే ఒక్కరు మాత్రమే సభ్యులుగా చేరాలి. కుటుంబంలోని సభ్యులందరి పేరుమీదుగా కార్డులను జారీ చేస్తారు.



● అన్ని వ్యాధులకు చికిత్స

హెల్త్‌కార్డు పొందిన వారికి ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ కింద అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు చేస్తారు. కార్పొరేట్, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉచి తంగా వైద్యంతోపాటు పరీక్షలు, మందులు ఇస్తారు. ఇందుకు సంబంధించి ఎలాంటి ఆదాయ పరిమితులు లేవు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన ఆరోగ్య భద్రత పథకంపై ఉద్యోగ, ఉపాధ్యాయవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



వెల్‌నెస్ కేంద్రాల సంఖ్యను పెంచాలి

● కందుకూరి దయానంద్, ఎస్టీయూ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈహెచ్‌ఎస్ బాగుంది. గతంలో ఉన్న మెడికల్ రీయింబర్స్‌లో కొంత అవినీతికి ఆస్కారంతోపాటు కాలయాపన జరిగేది. నూతన విధానంలో ఇలాంటి అవకాశాలు లేవు. కొత్తగా ఏర్పడిన జిల్లాలలోను వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లయితే సత్వరమే వైద్యం అందే అవకాశం ఉంది. అన్ని సంఘాల పోరాటాల వల్లనే ఈ స్కీం వచ్చింది..

అన్ని ఆసుపత్రులకు వర్తింపజేయాలి

● పొత్తూరి దేవదాస్, బీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



ప్రభుత్వం నిర్ణయించిన ఆసుపత్రులకు కాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రులకు వర్తింపజేయాలి. పథకంలో ఉన్న లోటుపాట్లను సరిచేసినట్లయితే ఉద్యోగులకు బాగా ఉపయోగపడుతుంది. కార్పొరేట్ ఆసుపత్రులు కొన్ని సహకరించడం లేదు. తమ ఆసుపత్రిలో ఈ వైద్యం చేయలేమని పేర్కొంటున్నాయి. అలా కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.



కోరుట్ల సాయి ఆలయ సమాచారం

నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాకడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాఘ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20



అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

సెప్టెంబర్ 1న సామూహిక సెలువు దినంగా పాటించాలి

● తెలంగాణ సీపీఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్

జగిత్యాల అర్బన్ : సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు దినంగా పాటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు తెలంగాణ సీపీఎస్ అసోషియేష్ జిల్లా అధ్యక్షులు గంగాధరి మహేష్ పిలుపునిచ్చారు. ఉద్యోగులు వారి వారి డీడీఓలకు, ఉపాధ్యాయులు హెచ్ఎంలకు, హెచ్ఎంలు ఎంఈఓలకు సెలవుపత్రాలను సమర్పించాలి. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి భద్రత లేకుండాపోయింది. సర్వీసులో ఉండి మరణించిన సీపీఎస్ ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక భరోసా లేకుండా ఉంది. సీపీఎస్ విధానం వల్ల వచ్చే పెన్షన్ ఆసరా పెన్షన్ కంటే తక్కువగా ఉంది. పనికిరాని ఈ సీపీఎస్‌ను రద్దు చేయాలని రాష్ట్రంలోని 1,20,571 మంది సీపీఎస్ ఉద్యోగులు కోరుతున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా కేంద్రాల్లో జరిగే ఈ ధర్మదీక్షను విజయవంతం చేయాలి.



ఉద్యోగి వాయిస్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచాలి

ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ అలీ

జగిత్యాల రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ముషారఫ్ అలీ అన్నారు. బుధవారం వాటర్ డే, గ్రామ తనిఖీ కార్యక్రమంలో భాగంగా కల్లెడలోని ప్రాథమిక ఆరోగ్య వైద్యకేంద్రం, గుట్రాజ్‌పల్లి లోని ప్రైమరీ పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. గుట్రాజ్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం గ్రామాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే హరితహారంలో నాటిన మొక్కలకు నీరుపోసేలా అధికారులు బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి జైపాల్‌రెడ్డి, తహసీల్దార్ మధుసుదన్, ఎంపీడీవో శ్రీలతరెడ్డి, సర్పంచులు మంజూల, విజయలక్ష్మి, ఎంపీటీసీ సువర్ణ, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల సాధనకు ఐక్య పోరాటం

● సెప్టెంబర్ 7న కార్యచరణకు కసరత్తు ● కొండగట్టులో సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం

మల్యాల : జగిత్యాల జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు తప్పనిసరి అంటూ రాజకీయ, యువజన, స్వచ్ఛంద సంస్థలు, పలువురు మేధావులు బలంగా పేర్కొన్నారు. మెడికల్ కళాశాల సాధనకు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలతో ఐక్య పోరాటానికి సిద్ధం అని ప్రకటించారు. బుధవారం కొండగట్టులో మెడికల్ కాలేజీ సాధన కోసం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల సాధన సమితి ప్రతినిధులతో పాటు మల్యాల, కొడిమ్యాల మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే డిమాండ్ బయటకు తీసుకువచ్చిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు సాగర్‌రావును అభినందిస్తూ ఇకపై అన్ని వర్గాల నాయకులు ప్రజలతో కళాశాల సాధనకు పోరాడుతామన్నారు. జిల్లా కో మెడికల్ కళాశాల ఏర్పాటు ప్రకటించిన సీఎం కేసీఆర్ హామిని అమలు చేయాలని, అందులో జగిత్యాల ప్రథమంగా ఉండాలన్నారు. సెప్టెంబర్ 7న జగిత్యాలలోని విశ్వకర్మ భవనంలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించి, కార్యచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ రెండవ వారంలో అన్ని గ్రామపంచాయతీలతో, కుల సంఘాలతో కళాశాల తీర్మాణం చేసి ఆపై తెల్లబ్యాడ్జీలతో విజ్ఞాపన ర్యాలీలు చేయనున్నట్లు తెలిపారు. లక్షలాది మందికి వైద్య సేవలు అందించే కళాశాల ఏర్పాటు ప్రతి ఒక్కరి స్వప్నమని అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి కృషి చేస్తామన్నారు. గతంలో తెలంగాణ కోసం జగిత్యాల జిల్లాలో మల్యాల, కొడిమ్యాల మండలలాలను కలుపడం కోసం అన్ని వర్గాలు ఏకతాటిపై పోరాడి సాధించుకుందామని ఈ సందర్భంగా నిర్ణయించుకున్నారు. మొదటగా ఈ విషయం ఎంపీ కవిత, ఇన్‌ఛార్జి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకు వెలుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, గంగరాజం, టీవి సత్యం, బండ శంకర్, నెళ్ళ రాజేశ్వర్ రెడ్డి, ఎంపీపీ శ్రీలత, జడ్పీటీసీ శోభరాణి, ప్రభాకర్ రావు, పిడుగు ప్రభాకర్ రెడ్డి, అనుమండ్ల రఘు, బాలె శంకర్, మల్యాల గణేష్, బూస గంగాధర్, గుర్రం నర్సయ్యగౌడ్, ఆదిరెడ్డి, దూస వెంకన్న, పోతాని రవి, మల్లారెడ్డి, మ్యాక లక్ష్మణ్, కిషన్ రెడ్డి, రఘుబాబు, నల్లపు మల్లేశం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

పేకాట రాయుళ్ల అరెస్టు

ఇబ్రహీంపట్నం: మండలంలోని బండలింగాపూర్ గ్రామశివారులో పేకాట ఆడుతున్న పదమూడు మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామ్‌నాయక్ బుధవారం తెలిపారు. మంగళవారం గ్రామశివారులో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. రూ. 30,660 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

సమస్యలు చర్చించకుండానే ముగిసిన జడ్పీ సమావేశం

● ఎజెండాలో 30 అంశాలు, చర్చించినవి 2 అంశాలు ● సీఎల్పీ ఉపనేత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

సారంగాపూర్ : మూడు మాసాలకోసారి జరిగే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సమస్యలు చర్చించకుండానే సభను అర్ధంతరంగా సమావేశం నిలిపివేశారని ఎమ్మెల్యే, సీఎల్సీ ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం రేచపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎజెండాలో చర్చించాల్సిన అంశాలు 30ఉంటే కేవలం రెండు అంశాలు చర్చించడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శాసనసభ్యులతో చర్చించాల్సిన మిషన్‌భగరథ సమావేశాన్ని మరుసటి రోజు ఏర్పాటు చేయక జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం రోజే ఏర్పాటు చేయడంపై ప్రజాప్రతినిధులు అసంతృప్తితో ఉన్నారన్నారు. జిల్లా పరిషత్ సమావేశాన్ని అలాగే కొనసాగిస్తే ప్రభుత్వ పనితీరు బట్టబయలు అవుతుందని మిషన్‌భగీరథ సమావేశం నిర్వహించారని ఆరోపించారు. కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి మళ్లించబడుతున్నాయని అన్నారు. గ్రామంలో స్థానిక సంస్థలు ఈ మేరకు పనులు జరుగుతున్నాయంటే అది కేవలం ఎన్ఆర్ఐ, ఈజీఎస్ నిధులేనని గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్ఆర్ఐ, ఈజీఎస్ పథకాన్ని ప్రవేశపెట్టడంతో గ్రామాల్లో నిరుపేద వర్గాలకు ఉపాధి లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాన్ని నీరుగారుస్తోందన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ సభ్యులకు నిధులు లేక విధులు ఏమిటంటున్నారని పేర్కొన్నారు. సీసీరోడ్లకు ఐదు మాసాల నుంచి ఇంత వరకు బిల్లులు రాలేదని, అలాగే ఉపాధి కూలీలకు అందాల్సిన డబ్బులు మూడు మాసాల నుంచి అందడం లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతు సంఘాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ భూక్య సరళ, వైస్ ఎంపీపీలు కోండ్ర రాంచందర్ రెడ్డి, గంగం మహేష్, మహిపాల్, తిరుపతిరెడ్డి, ప్రసాద్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

దళితులపై ఉక్కుపాదం

● గజ్జెల కాంతం

వెల్గటూర్: తెలంగాణలో ప్రభుత్వం దళితులపై ఉక్కుపాదం మోపుతోందని ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జెల కాంతం అన్నారు. బుధవారం మండలంలోని ఎండపెల్లిలో ఆత్మహత్య చేసుకున్న యువ ఇంజనీర్ దేవి శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వంలో ఇంతటి దాడులు జరుగలేదని మండిపడ్డారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, ఎంపీ సుమన్‌లు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాంత్ మరణానికి కారణమైన ఈఈపై చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సు ద్దాల లక్ష్మణ్, సురేందర్ సన్నీ, బొల్లం మల్లేశం, సముద్రాల అజయ్, మేడి మ హేష్, చొప్పదండి బుచ్చిలింగం, హన్మంతు, మోకెనపెల్లి బాబు, ప్రసాద్, కిరణ్, మల్లేష్, మహేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జాగృతి విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్‌గా వెంకటేష్

గొల్లపల్లి : తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్‌గా మండలంలోని బొంకూర్ గ్రామానికి చెందిన జంగిలి వెంకటేష్ బుధవారం నియమితులయ్యారు. వెంకటేష్‌ను నియమిస్తూ జిల్లా కన్వీనర్ కొండ యుగేందర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతూ నియోజకవర్గంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ద్విగుణీకృతం చేయటానికి జాగృతిని మరింత బలోపేతం చేయటానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

చినుకు పడితే చిత్తడే...

- బురదమయమవుతున్న అంతర్గత రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

గొల్లపల్లి : గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లె-శంకరావుపేట మధ్య ఉన్న అంతర్గత రోడ్డు చినుకు పడితే చిత్తడి అవుతూ ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వర్షం కురిసినపుడల్లా ఈ రోడ్డు బురదమయంగా మారి రెండు గ్రామాల ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కల్గిస్తుంది. నిత్యం ఈ రోడ్డు పై రెండు గ్రామాలకు చెందిన ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారు. శంకరావుపేట గ్రామస్తులు నిత్యం ఈ రోడ్డు పైనే వివిధ వాహనాల్లో, కాలినడకన రాకపోకలు కొనసాగించటంతో పాటు రెండు గ్రామాలకు చెందిన రైతులు పంటపొలాలకు వెళ్తూ వ్యవసాయ పనులు చేసుకుంటారు. అయితే గత కొంత కాలంగా ఈ మట్టిరోడ్డు ఆదరణకు నోచుకోకపోవటంతో అస్తవ్యస్తంగా తయారయింది. పలుచోట్ల గుంతలు పడి వర్షానికి చెడిపోయి బురదమయంగా మారి రోడ్డు పై అడుగుతీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొంది. వర్షం నీరు రోడ్డు పై నిలిచి బురదమయంగా మారి ప్రజల రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సుమారు రెండు కిలోమీటర్ల పొడవున్నా ఈ రోడ్డు పై బురదమయమై పలుమార్లు వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకున్నా దాఖలాలు లేవని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దీంతోపాటు రోడ్డు ఇరుకుగా ఉండి రోడ్డుకిరువైపులా పిచ్చిమొక్కలు మొలిచి వాహనచోదకులకు ప్రమాదభరితంగా మారింది. ఇప్పటికైన సంబంధిత అధికారులు పట్టించుకుని మరమ్మతు పనులు చేపట్టి రోడ్డును బాగు చేయాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


బురదమయమైన శంకర్రావుపేట-శ్రీరాములపల్లె

తారు రోడ్డుగా మార్చాలి...



శ్రీరాములపల్లె-శంకర్రావుపేట గ్రామాల మధ్య ఉన్న అంతర్గత మట్టిరోడ్డును తారు రోడ్డుగా మార్చాలి. చినుకు పడ్డపుడల్లా ఈ రోడ్డుపై పయణించాలంటే భయమేస్తుంది. వాహనాలు అదుపుతప్పుతున్నాయి. ఈ రోడ్డు పై రెండు గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తారు. అంతేకాకుండా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం పట్టించుకుని తారురోడ్డుగా మార్చాలి.

- మరికంటి రవి, ఉపసర్పంచ్, శంకర్రావుపేట

అధికారులు పట్టించుకుంట లేరు...



ఎంతో కాలంగా ఈ రోడ్డును అధికారులు పట్టించుకుంట లేరు. దీంతో వర్షం కురిసినపుడల్లా ఈ రోడ్డు బురదమయమవుతుంది. నిత్యం ఈ రోడ్డు పై రాకపోకలు చేస్తుంటాం. రెండు గ్రామాల ప్రజల రాకపోకలు సాగించే ఈ రోడ్డు అధికారుల నిర్లక్ష్యంతో ఆదరణకు నోచుకోవటం లేదు. దీంతో ఈ రోడ్డు పై వెళ్లాలంటేనే భయమేస్తోంది. అయిన తిప్పలు పడుతూ వెళ్లాల్సిన దుస్థితి. మల్లన్నపేటలో జరిగే జాతర ఉత్సవాలకు సైతం ఈ రోడ్డు పై జనాలు తరలిపోతుంటారు. అధికారులు పట్టించుకుని రోడ్డును బాగు చేయాలి.

-బుర్ర సత్తయ్య గౌడ్, గీతకార్మికుడు

జనాభా ప్రాతిపాదికన భూమిని పంపకం చేయాలి

పెగడపల్లి : పెగడపల్లి మండలంలోని ఆరవెల్లి రెవెన్యూ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని జనాభా ప్రాతిపాదికన సంబంధిత గ్రామాలకు భూమిని పంపకం చేయాలని బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సుద్దపల్లి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. ఆరవెల్లి రెవెన్యూ గ్రామం పరిధిలో సుద్దపల్లి, దోమలకుంట, ఆరవెల్లి, దోమలకుంట గ్రామాలుండి, సర్వే నెం.1338లో 515 ఎకరాలు, 1403లో 170, 1447లో 5ఎకరాలు, 825లో 177 ఎకరాలు, 903లో 145 ఎకరాలు ప్రభుత్వ భూములుండగా ఇందులో నుంచి దోమలకుంట గ్రామస్తులు దాదాపు రెండు వందల ఎకరాలు అక్రమంగా పట్టా చేయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిర్మని నర్సింహారెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు మోహన్, వివిధ సంఘాల నాయకులు శంకరయ్య, అంజయ్య, లక్ష్మణ్, స్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సుద్దపల్లి గ్రామస్తులు

పేద ప్రజల సంక్షేమం కోసం కృషి

- ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్


చెక్కును అందిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ఈశ్వర్

ధర్మపురి: గ్రామీణ నిరుపేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ధర్మపురి మండలంలోని కమలాపూర్, ధర్మపురి గ్రామాలకు చెందిన గర్వందుల చిలుకమ్మకు మంజూరు అయిన రూ 60 వేలు, బత్తిని మంజులకు రూ 10 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కరీంనగర్‌లో బుధవారం ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పేద ప్రజలు అనారోగ్యాలకు గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న సందర్భంగా కార్పోరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ చెక్కులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్ చెన్నోజి జ్యోతిప్రసాద్, ఎంపీటీసీ అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ

- మెనూ ప్రకారం కోడి గుడ్డు అందించటం లేదని ఆగ్రహం

ధర్మపురి: ధర్మపురి మండలంలోని రాజారం ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, రెండు అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం మండల తహసీల్దార్ పి. నవీన్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల రికార్డులు, తరగతి గదులు, మూత్రశాలలు, వంట షెడ్డు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, విద్యా బోధన, ఉపాధ్యాయుల పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు మెనూ ప్రకారం కోడి గుడ్డు అందించటం లేదని తెలుసుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులకు కోడి గుడ్డు అందించాలని ఆయన సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి చిన్న పిల్లలు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించడంలో లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యకర్తలకు ఆయన ఆదేశించారు. హెచ్ఎంలు విఠలేశ్వర్, మహేందర్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


పాఠశాల రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్

ధర్మపురి క్షేత్రంలో భాగవత సప్తాహం ప్రారంభం

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మశ్రీ గుండి సీతారామశాస్త్రిచే బుధవారం భాగవత సప్తాహం ప్రారంభం అయ్యింది ఉదయం వేళలో మేళ తాళాలు వెంట రాగా దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ధర్మకర్తలు, అర్చకులు సీతారామశాస్త్రి ఇంటికి వెళ్లి ఆహ్వానించారు. అనంతరం క్షేత్ర వీధుల గుండా నగర సంకీర్తన జరిపారు. ఆలయానికి చేరుకున్న అనంతరం చైర్మన్, ధర్మకర్తలు కలిసి సీతారామశాస్త్రికి పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. భక్తులను ఉద్దేశించి ఆయన శ్రీ మద్భాగవత సప్తాహ ప్రవచనాలు చేశారు. ఈ భాగవత సప్తాహం సెప్టెంబర్ 6 వరకు వారం రోజుల పాటు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, సహాయ కమీషనర్ నాయిని సుప్రియ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, ధర్మకర్తలు అక్కెనపెల్లి సునీల్‌కుమార్, ఇనుగంటి వెంకటేశ్వర్‌రావు, మామిడి లింగన్న పాల్గొన్నారు.

నేడు అంజన్న హుండీల ఆదాయం లెక్కింపు

మల్యాల : కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానం హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కింపు చేపట్టనున్నట్లు ఈవో అమరేందర్ తెలిపారు. గత నెల రోజులకు సంబంధించి భక్తులు కానుకలుగా సమర్పించిన ఆదాయాన్ని ఆలయ ప్రకారం మండపంలో లెక్కించనున్నట్లు తెలిపారు.

కొడిమ్యాలలో ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

కొడిమ్యాల: మండల కేంద్రమైన కొడిమ్యాలలోని ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో 14, 17 సంవత్సరాల లోపు క్రీడలు బాలికలకు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, పీడీలు బన్సీలాల్, రాజేందర్, రాజబాబు, వీరపాల్‌రెడ్డి, అనూప్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

కొడిమ్యాల: కొడిమ్యాల గ్రామానికి చెందిన కొత్తూరి హన్మయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర టీఆర్ఎస్ ఎన్నారై సెల్ అధ్యక్షుడు రవిశంకర్ పరామర్శించారు. మృతి చెందటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కొడిమ్యాల గ్రామ మాజీ సర్పంచ్ పర్లపెల్లి ప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు అంకం రాజేశం, పులి వెంకటేష్, ఇంతియాజ్, రాజయ్య, చందు తదితరులు ఉన్నారు.

అధికారుల ఆకస్మిక తనిఖీ

వెల్గటూర్: మండలం లోని రాజారాంపెల్లి, అంబారిపేట గ్రామాలలో ఎంపీడీవో పురుషోత్తం రావు, తహశీల్దార్ రాజేష్‌లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రాజారాంపెల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు, మధ్యాహ్న భోజనం తీరును ఎంపీడీవో పరిశీలించారు. అంబారిపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని తహశీల్దార్ పరిశీలించి వివిధ రికార్డులు, పిల్లల హాజరు గురించి ఆరా తీశారు.

ఆత్మహత్యకు ప్రేరేపించిన ఇద్దరి అరెస్ట్

కొడిమ్యాల: కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామానికి చెందిన కూన కొమురయ్యను ఆత్మహత్యకు పాల్పడే విధంగా ప్రేరేపించిన అదే గ్రామానికి చెందిన కూన లచ్చయ్య, కూన రవిలను బుధవారం అరెస్ట్ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ కథనం మేరకు కూన లచ్చయ్యకు చెందిన నాగలిని దొంగతనం చేస్తుండగా చూసామని లచ్చయ్య, రవిలు అనటంతోనే కొమురయ్య ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య బాగ్యలక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసామన్నారు.

సింగిల్ విండోలకు నగదు పురస్కారం

మల్యాల : 100శాతం పంట రుణాల పనులు, రీషెడ్యూల్‌కు గాను మండలంలోని నూకపల్లి, పోతారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు బుధవారం నగదు పురస్కారం అందజేశారు. ఆయా సొసైటీలకు రూ. 50వేల చొప్పున డిపాజిట్లు చేయగా, కరీంనగర్‌లో జరిగిన జిల్లా కేడీసీసీ సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, నూకపల్లి విండో చైర్మన్ అల్లూరి అనిల్‌రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీల సీఈవోలు అనీల్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో వైద్య సేవలను మెరుగుపరచాలి

పెగడపల్లి : ప్రభుత్వ దవాఖానల్లో వైద్యసేవలను మెరుగుపరచి ప్రజల్లో సర్కార్ దవాఖానాలపై విశ్వాసం పెంచాలని పెగడపల్లి మండల ప్రత్యేకాధికారి డీసీవో రామానుజాచార్య పేర్కొన్నారు. బుధవారం పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తహసీల్దార్ లెంకల లక్ష్మారెడ్డి, ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్‌రావులతో కలిసి ప్రత్యేకాధికారి రామానుజాచార్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను, ఓపీ రిజిష్టర్, వైద్య పరీక్షలకై వచ్చిన రోగుల సంఖ్య తదితర వాటిని పరిశీలించి వైద్యసేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుదాకర్, హెల్త్ సూపర్ వైజర్లు శ్రీనివాస్, జనార్దన్‌చారి, సిబ్బంది భాస్కర్ ఉన్నారు.

హరితలక్ష్య సాధనకు చిత్తశుద్ధితో పనిచేయాలి

పెగడపల్లి : హరితలక్ష్య సాధనకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని పెగడపల్లి ప్రత్యేకాధికారి రామానుజాచార్య, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్ రావులు పేర్కొన్నారు. మండలంలోని ఆరవెల్లిలో ప్రత్యేకాధికారి రామానుజాచార్య, లింగాపూర్‌లో ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్‌రావు, తహసీల్దార్ లెంకల లక్ష్మారెడ్డిలు, నందగిరిలో హరితహారంలో గుంతల తవ్వకం పనులు, నాటిన మొక్కలకు నీరుపోసే కార్యక్రమాలను పరిశీలించారు. వీరి వెంట ఎంఆర్ఐ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు గంగాసింగ్, శ్రీనివాస్, వాజిద్ తదితరులు వీరి వెంట ఉన్నారు.

సహనం, ఓర్పుతోనే విజయం సాధ్యం

● త్రిదండి దేవనాథ జీయర్ స్వామి

మెట్‌పల్లి: ప్రతీ విషయంలో ప్రతీ ఒక్కరూ సహనం, ఓర్పుతోనే విజయం సాధించవచ్చని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీరాం యూత్ ఆధ్వర్యంలో కొనసాగిన వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి భక్తులకు ఆధ్యాత్మికోపన్యాం అందించారు. ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరూ వృధా ఖర్చు చేస్తున్నారని, ఏకాగ్రత ఉండడం లేదని పేర్కొన్నారు. ఇందు మూలంగానే మనిషి తన విలువను కోల్పోతున్నాడని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సహనం పాటించి విజయాలను సాధించాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ భక్తి భావంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. కాగా శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెట్టి లింగం, గోరుమంతుల సురేందర్, కైలాస్, అరుణ్, నిఖిల్, శేఖర్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రవచిస్తున్న దేవనాథ జీయర్ స్వామి

ఏడుగురు పేకాటరాయుళ్లపై కేసు

మల్లాపూర్: మల్లాపూర్ శివారులో ఏడుగురు పేకాట ఆడుతుండగా బుధవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. వీరివద్ద రూ. 1,995 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బీసీల ఐక్యత కోసం ప్రత్యేక కార్యచరణ...

- జిల్లా అధ్యక్షుడు అందె మారుతీ

మెట్‌పల్లి: బీసీల ఐక్యత కోసం సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తున్నామని తెలంగాణ బీసీ ఐక్య సంఘర్షణ సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అందె మారుతీ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో సంఘ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. బీసీ ఐక్య సంఘర్షణ సమితి మెట్‌పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలిగా ఇబ్రహీంపట్నం మండలం కోజన్‌కొత్తూర్ గ్రామానికి చెందిన వెలది ఉమాదేవిని నియామకం చేశారు. ఈ మేరకు నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగని గంగ రాజం, గోవర్ధన అశోక్‌కుమార్, ఆరే రమేశ్, బత్తుల శంకర్, సంజీవ్ కుమార్, బూర్లు గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన మండల స్థాయి పోటీలు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అండర్ - 14, 17 బాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలను బుధవారం ప్రారంభించారు. విద్యార్థులను సెప్టెంబర్ 13 నుంచి 18వ తేదీల్లో జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ కృష్ణప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి దేవీ, పీఈటీ సరిత, రజిత, ప్రవీణ్, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

శ్రీకృష్ణునికి 350 రకాల నైవేద్యాల సమర్పణ

మెట్‌పల్లి టౌన్: మెట్‌పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామ శివారులో గల హరేకృష్ణ ఇస్కాన్ మందిరంలో మంగళశారం రాత్రి భక్తులు 350 రకాల నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణాలయంలో రాధాష్టమి హర్షహాసం పురస్కరించుకొని పలు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. డాక్టర్ నరహరి దాస్ భక్తులను ఉద్దేశించి పలు ప్రవచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాగృతి లక్ష్యాలను విజయవంతం చేయాలి

- తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అమర్‌దీప్ గౌడ్

మెట్‌పల్లి: తెలంగాణ జాగృతి లక్ష్యాలను, కార్యక్రమాలను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు ముందుండి కృషి చేయాలని తెలంగాణ జాగృతి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చెర్లపల్లి అమర్‌దీప్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం మెట్‌పల్లి పట్టణంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా కోకన్వీనర్‌గా మెట్‌పల్లికి చెందిన ఎనుగందుల ఉదయ్‌కుమార్ నేతను నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు అమర్ దీప్‌గౌడ్, ప్రకటించారు. ఈ మేరకు ఉదయ్‌కుమార్‌కు నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ ఎండీ జావిద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయం

- రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు

మెట్‌పల్లి: పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే కరీంనగర్ డెయిరీ ధ్యేయమని, ఎలాంటి ఆపదలో ఉన్న ఆదుకోవడమే లక్ష్యమని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మెట్‌పల్లి మండలంలోని వేంపేట గ్రామంలో పాత ఉత్పత్తిదారుల సంఘ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఆమ్ ఆద్మీ బీమా కింద చేరిన సభ్యులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోరుతూ ఉద్యోగుల ఆందోళన

మెట్‌పల్లి: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సీపీఎస్ రద్దును కోరుతూ మెట్‌పల్లిలో రెవెన్యూ ఉద్యోగులు బుధవారం ఆందోళన చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితుల పోస్టుకార్డు ఉద్యమం...

మెట్‌పల్లి టౌన్: భాషా పండితుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన జీఓ నంబర్ 17, 18లను వెంటనే అమలు చేయాలని కోరుతూ బుధవారం భాషా పండితుల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులను పంపిచినట్లు రాష్ట్రీయ ఉపాధ్యాయ పరిషత్ మెట్‌పల్లి మండల అధ్యక్షుడు అల్లకట్టు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులైన భాషా పండితులకు పోస్టులను ఇప్పించాలని, డీఎస్సీ ద్వారా ఎంపికైన పండితులకే అసిస్టెంట్ భాషల పోస్టులను కేటాయించాలని కోరారు.

'అప్రమత్తతోనే వ్యాధుల నివారణ సాధ్యం'

ఇబ్రహీంపట్నం: అప్రమత్తతతోనే పంటల్లో వచ్చే వ్యాధులు, తెగుళ్ల నివారణ సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని గోదూర్ గ్రామంలోని పలువురు రైతులకు చెందిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్నలో వస్తున్న కాండం తొలుచు పురుగు వ్యాధిపై పరిశీలన జరిపారు. కంకి దశలో కాండం తొలుచు పురుగు ఆశించడం వల్ల గింజలు రాక ఎండిపోయి పంటలు నష్టపోయే ప్రమాదముందని అధికారులు పేర్కొన్నారు. మొక్కజొన్న వేసిన 30 నుంచి 45 రోజుల్లో మొగిపురుగు సోకుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొగిపురుగు నివారణకు కార్బోఫోరమ్ 3జీ గుళికలు ఎకరానికి ఎనిమిది కిలోల చొప్పున పిచికారి చేయాలని సూచించారు. కాండం తొలుచు పురుగు నివారణకు రైతులు ఒక ఎకరం భూమికి 20 కిలోల యూరియా, ఎనిమిది కిలోల కార్బోటరమ్ 3జీ గుళికలను మిశ్రమంగా పిచికారి చేస్తే ఫలితముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ విస్తరణ అధికారులు భూమేశ్వర్, రవళి, హరీశ్‌తో పాటు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.


పంటలను పరిశీలిస్తున్న అధికారులు

నిమజ్జనత్సోవాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి

- డీఎస్పీ మల్లారెడ్డి

మెట్‌పల్లి: పట్టణంలో వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వట్టివాగు ప్రాంతాన్ని డీఎస్పీ మల్లారెడ్డి, సీఐ సురేంధర్, ఎస్‌ఐ అశోక్, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, ట్రాన్స్‌కో ఏఈ భూమేశ్వర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మల్లారెడ్డి మాటాడారు. వినాయక నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లను అధికార యంత్రాంగం పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై చర్యలు తప్పవన్నారు. పట్టణంలో సెప్టెంబర్ 3న నిమజ్జనోత్సవం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి ఉత్సవాల్లో పాల్గొనవద్దని సూచించారు. నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.


వట్టివాగు వద్ద పరిశీలన జరుపుతున్న డీఎస్పీ మల్లారెడ్డి

ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

● మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ నర్సయ్య

మెట్‌పల్లి: ఆయా విభాగాల్లో ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్దేశిస్తున్న లక్ష్యాలను పూర్తి చేయడానికి అన్ని విభాగాలు సహకరించాలని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ నర్సయ్య పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 2, 3వ వార్డుల్లో ఆకస్మిక సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు శాతం, పౌష్టికహారం పంపిణీ వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. అంగన్‌వాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని సూచించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న చీరల పంపిణీలో భాగంగా లబ్దిదారులకు త్వరలోనే చీరలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్‌ఓ ఖమర్ హైమద్, ఏఈలు అరుణ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది ఇమ్రాన్, నాగేశ్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు


తనిఖీ నిర్వహిస్తున్న తహసీల్దార్ తదితరులు


మల్లాపూర్ మండలంలో...

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, పెట్రోల్ బంక్‌ను తహసీల్దార్ సుజాత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెట్రోలు బంకులో పలు రికార్డులను పరిశీలించారు. పెట్రోలు నిల్వలు, అక్కడ అందుతున్న సౌకర్యాలను పరిశీలన జరిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ శ్రీనివాస్, వీఆర్వో సురేందర్ నాయక్ తదితరులున్నారు.

● మల్లాపూర్ మండలంలో...

మండలంలోని ఆయా గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని మండల ప్రత్యేకాధికారి ప్రకాశ్ సూచించారు. బుధవార పలు గ్రామాల్లో అధికారులు తనిఖీలు జరిపారు. మండల కేంద్రంతో పాటు ముత్యంపేట, కొత్తదామ్ రాజ్‌పల్లి, పాత దామ్‌రాజ్‌పల్లి గ్రామాలను ఆయా శాఖల అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మల్లాపూర్‌లో పెట్రోలు బంకులో పరిశీలన జరిపారు. సంబంధిత లైసెన్సుపై ఆరా తీశారు. నిబంధనల మేరకు పెట్రోలు బంక్‌ను నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయా గ్రామాల్లో జరిగిన తనిఖీల్లో మండల ప్రత్యేకాధికారి ప్రకాశ్, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీఓ స్వరూప, ఎంఈఓ శ్రీనివాస్, వివిధ శాఖల సిబ్బంది పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ల దరఖాస్తు గడువు పొడిగించండి

జగిత్యాల అర్బన్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల నాగరాజు ఒక ప్రకటనలో కోరారు. స్కాలర్ షిప్‌ల గడువు బుధవారంతో ముగిసిందని, రెవెన్యూ అధికారులు భూరికార్డుల శుద్ధీకరణలో బిజీగా ఉండడంతో ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు ఆలస్యమవుతోందని తెలిపారు. మరో నెల రోజుల వరకు గడువు పొడిగించాలని పేర్కొన్నారు.

ప్రైవేట్ పీఈటీలకు ప్రాధాన్యమివ్వాలి

జగిత్యాల అర్బన్: జగిత్యాలలో జరుగుతున్న ఎస్జీఎఫ్ అండర్-14, అండర్-17 బాల బాలికల పోటీల్లో ప్రైవేట్ పాఠశాలల పీఈటీలకు ప్రాధాన్యమివ్వాలని ప్రైవేట్ పాఠశాలల పీఈటీల అసోసియేషన్ సభ్యులు వాపోతున్నారు. బుధవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. జగిత్యాలలో జరుగుతున్న క్రీడా పోటీల నిర్వహణలో ప్రభుత్వ పీఈటీలు నలుగురు ఉంటే, ప్రైవేట్ పీఈటీలు 20 మంది ఉన్నారని, ప్రాధాన్యం ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంట్రీ ఫీజు తీసుకున్న అధికారులు క్రీడలు క్రీడాకారులకు త్రాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు కూడా తగిన వేతనం ఇవ్వకుండా గించి శ్రమ దోపిడీ చేస్తున్నాయన్నారు. రూ.18 వేల కనీస వేతనాన్ని ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎంఈవో, డీఈవోల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ఆరోపించారు.

సామూహిక వ్రతాలు

రాయికల్: వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా విశ్వయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. యూత్ సభ్యులు అడ్డగట్ల రాజేంధర్, తొగొటి ప్రసాద్, ఎలిగేటి అనీల్, అల్లె నాగరాజు, అందె రంజిత్, అనుమల్ల చంద్రతేజ తదితరులు పాల్గొన్నారు.

● **రాజనగరంలో..**

రాజనగరంలో బుధవారం శ్రీరాంయూత్ ఆధ్వర్యంలో వినాయకుని వద్ద సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. సర్పంచ్ సబావత్‌సరోజ, ఉపసర్పంచ్ రాజేష్, యూత్ అధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ డెయిరీకి ప్రత్యేక గుర్తింపు

● ఐదులక్షల లీటర్ల పాలసేకరణే లక్ష్యం

● రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌రావు



ఉపకార వేతనాలు అందజేస్తున్న రాజేశ్వర్‌రావు

రాయికల్: కరీంనగర్ పాల డైరీకి రాష్ట్రంలోనే మంచి గుర్తింపు ఉందని ఈ ఘనత పాడి రైతులదేనని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు అన్నారు. బుధవారం రాయికల్ శివాజీ రెడ్డి గార్డెన్‌లో కరీంనగర్ పాల డైయిరీ రైతుల పిల్లలకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల సహకారంతో ఏటా అనుకున్న లక్ష్యం మేరకు పాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో డైయిరీ పరిధిలో 5లక్షల లీటర్ల పాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కరీంనగర్ పాలను తరలించి విక్రయించేలా చర్యలు చేపడుతున్నట్లు, అందుకు విశాఖపట్నం డైయిరీని ఆదర్శంగా తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధిక పాల సేకరణతో నాణ్యమైన పాలు, పాల పదార్థాలు తయారీ, విక్రయాలతో కరీంనగర్ డైయిరీ ప్రత్యేకతను సంపాదించుకుందన్నారు. సంస్థ అభివృద్ధికి అందరూ పాటు పడాలని కోరారు. కరీంనగర్ డైయిరీ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈ ఏటా 3,800 మంది విద్యార్థులకు రూ.24లక్షల 64వేల ఉపకార వేతనాలు, సహజమరణం పొందిన 81మంది పాడిరైతులకు రూ.50వేల చొప్పున, రూ.40లక్షల 50వేలు, ప్రమాదంలో మృతిచెందిన ముగ్గురురైతులకు 3లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షమమే ధ్యేయంగా సంస్థ పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎండీ శంకర్‌రెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్‌రావు, మేనేజర్ రవీంధర్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీపతి, సూపర్‌వైజర్‌లు రాజేష్, రమేష్ ఇంచార్జ్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల బల్దియాకు 28,955 బతుకమ్మ చీరలు



సమావేశంలో మాట్లాడుతున్న బల్దియా చైర్ పర్సన్

జగిత్యాల టౌన్: తెలంగాణ ప్రభుత్వం బల్దియాకు 28,955 బతుకమ్మ చీరలను కేటాయించినట్లు జగిత్యాల బల్దియా చైర్‌పర్సన్ విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించిన బల్దియా ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డు, 18సంవత్సరాలు నిండిన ప్రతీ మహిళకు సంబంధిత రేషన్ డీలర్ల ద్వారా చీరలను పంపిణీ చేసేందుకు ప్రణాళిక చేపట్టినట్లు చెప్పారు. 38వార్డుల్లో 48 రేషన్‌షాపులు ఉన్నాయని, వాటి ద్వారా సెప్టెంబరు 18, 19తేదీల్లో పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఆధార్‌కార్డుతో పాటు ఫుడ్ సెక్యూరిటీ కార్డును డీలర్‌కు అందజేయాలని సూచించారు. అర్బన్ తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి, కౌన్సిలర్ అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. 48మంది రేషన్‌డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మండపం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల టౌన్: గణేష్ మండపాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శివసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు భూమి రమణకుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన శివసేన జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని కృష్ణానగర్‌లో గణేష్‌మండపం వద్ద ఇద్దరు వ్యక్తులు విగ్రహాలను ధ్వంసం చేయడం బాధకరమన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టం రాంప్రసాద్, నాయకులు గోళి మల్లారెడ్డి, సురేష్, దివాకర్, రాజు, రమేష్, ఠాకూర్ ప్రదీప్‌సింగ్, బాలె రమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమణకుమార్

విద్యార్థినులు క్రీడల్లో రాణించాలి

జగిత్యాల అర్బన్: విద్యార్థినులు క్రీడల్లోనూ రాణించాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి ముద్దం మనోహర్ అన్నారు. 63వ ఎస్‌జీఎఫ్ పోటీల్లో భాగంగా నిర్వహించిన అండర్-19 బాలికల కబడ్డీ విభాగంలో జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల మధ్య జరిగిన పోటీలో జగిత్యాల బాలికల జూనియర్ కళాశాల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. బుధవారం కళాశాల ఆవరణలో విజేతలకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ మధుజాన్సన్, కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, అధ్యాపకులు గంగాధర్, తిరుపతిరెడ్డి, శంకర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అధికారుల పర్యటన

రాయికల్: మండలంలోని మూటపెల్లి, కొత్తపేట, జగన్నాథ్‌పూర్ గ్రామాల్లో బుధవారం అధికారులు పర్యటించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం మొక్కలు నాటా రు. మొక్కలు ఎండిపోకుండా చూడాలని గ్రామస్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండలప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చంద్రప్రకాశ్, ఎంపీడీవో శివాజీ, మండల విద్యాధికారి శ్యాంసుందరాచారి, సర్పంచులు మండజల రమేష్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులపై అధికారుల నిలదీత

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని 8వ వార్డులో మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని ఇటీవల టౌన్‌ప్లానింగ్ అధికారులు చేపట్టారు. అనంతరం లక్షల రూపాల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు. నిర్మాణ పనులపై బుధవారం స్థానికులు అధికారులను నిలదీశారు. కమిషనర్ సంపత్ కుమార్, డీఈ అయూబ్‌ఖాన్, టౌన్‌ప్లానింగ్ అధికారులు శ్రీదర్, శ్రీకాంత్ పనులను పరిశీలించారు. అక్కడికి చేరుకున్న స్థానికులు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కౌన్సిలర్ జయశ్రీ ప్రజల అభిప్రాయం మేరకే డ్రైనేజీ పనులు చేపట్టాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై

రాయికల్: ఆటో, జీపు డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై శివకృష్ణ అన్నారు. రాయికల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేర్చాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నపరాదని పేర్కొన్నారు. అనంతరం డ్రైవర్లకు డిజిటలైజ్ గుర్తింపు కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆటో సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితుల పోస్టు కార్డు ఉద్యమం



పోస్టుకార్డులతో ఉపాధ్యాయులు

రాయికల్: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో భోదిస్తున్న తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోస్టుకార్డు ఉద్యమం మొదలు పెట్టినట్లు పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి తెలిపారు. రాయికల్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం భాషా పండితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు పంపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కడార్ల లక్ష్మీనర్సయ్య, రాజరెడ్డి, ఉపాధ్యాయులు నరహరి, గంగరాజం, శ్రీనివాస స్వామి, నర్సయ్య, సురేష్, మహేశ్వరశర్మ, వనజ తదితరులు పాల్గొన్నారు.

10వ రోజుకు మెడికల్ కళాశాల సాధన దీక్ష



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రముఖ వైద్యుడు సిరికొండ రవిశంకర్ చేపట్టిన దీక్ష బుధవారం 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు సాగర్, వొల్లం మల్లేశం, బండ శంకర్, టీవి సత్యం, ప్రభాకర్ రావు, ఎన్నమనేని శ్రీనివాస్‌రావు, సిరిసిల్ల రాజేందర్ శర్మ, ఉమామహేశ్వర్, ఎల్ల గంగరాజం దీక్షకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం స్పందించాలని కోరారు. జిల్లాకు వెంటనే మెడికల్ కళాశాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న యూత్ సభ్యులు

కోరుట్ల: పట్టణంలోని కల్లూరు రోడ్డులో బుధ వారం ఏకలవ్య ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడు కలను ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా కాలనీలోని ఏక లవ్య విగ్రహానికి యూత్ సభ్యులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. క్షీరాభిషేకం చేశారు. పలువురికి పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బల్లాని రాజయ్య, ఉపాధ్యక్షుడు బల్లాని సతీశ్, సహాయ కార్యదర్శి గంగాదర్, రాజ శేఖర్, మహేశ్, సాగర్, లక్ష్మణ్, అంజయ్య, శేఖర్, శ్రీను పలువురు పాల్గొన్నారు.

ఏడీఏకు కథలాపూర్ ఏవోగా బాధ్యతలు

కథలాపూర్: మెట్‌పల్లి డివిజన్ వ్యవసాయ ఉప సంచాలకులు(ఏడీఏ) అమీనాబికి కథలాపూర్ వ్యవసాయ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా వ్యవసాయాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన పెద్దపల్లి జిల్లా మంథని నుంచి డిప్యూటేషన్‌పై ఏఓగా యోగిత కొనసాగగా నెల రోజుల కింద డిప్యూటేషన్ రద్దు చేశారు. దీంతో కోరుట్ల ఏఓ లావణ్యకు అదనపు బాధ్యతలు ఇచ్చినా ఆమె నిరాకరించింది. ఈ క్రమంలో ఏడీఏకు ఏఓగా బాధ్యతలు అప్పగించారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

కథలాపూర్: కథలాపూర్‌లో బుధవారం స్కూల్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. అండర్14, అండర్17విభాగాలకు సం బంధించి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను ఎంఈఓ ఆనందరావు ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలను డివిజన్ స్థాయి పోటీలకు పంపిచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భూమయ్య, వివిధ గ్రామాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'హరితహారం మొక్కలను పరిరక్షించాలి'

కథలాపూర్: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలని జిల్లా పంచాయతీ అధికారి రాజన్న కోరారు. బుధవారం మండలంలోని కలికోటలో ఆకస్మికంగా హరితహారం వాటరింగ్ విధానాన్ని తనిఖీ చేశారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువతను ప్రోత్సాహించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దరావత్ సరోజ, ఎంపీటీసీ సభ్యురాలు కారంగుల శ్రావణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

కోరుట్ల: పట్టణంలోని 9, 11, 12, 14వ వార్డుల్లో బుధవారం మాక్స్‌క్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆర్‌ఎంపీ, పీఎంపీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. పలువురు వైద్యులు హాజరై సుమారు 300 మందికి పరీక్షలు చేశారు. చైర్మన్ శీలం వేణుగోపాల్, వైస్ చైర్మన్ ఎండీ రఫియొద్దిన్‌లు పాల్గొని వైద్య పరీక్షలు చేయించారు. ఈ కా ర్యక్రమంలో నాయకులు యాటం చిట్టీ, చిట్యాల భూమయ్య, విజయ, మార్కెటింగ్ మేనేజర్ నాసరొద్దిన్, ఆర్‌ఎంపీ, పీఎంపీలు పాల్గొన్నారు.

'నాటిన మొక్కలను సంరక్షించాలి'

కోరుట్లరూరల్: హరితహారం మూడో విడుత కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని కోరుట్ల ఎంపీడీఓ సంతోష్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామ పంచాయతీ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీసభ్యుడు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

కోరుట్లరూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎంపీడీఓ సంతోష్‌కుమార్ పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించారు. పెట్రోలు బం కుల్లో తనిఖీలు చేశారు. నిర్వాహకులకు పలు సలహాలు, సూ చనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

కోరుట్ల: పట్టణంలోని అయ్యప్ప గుట్ట ప్రాంతానికి చెందిన సూరుపాక గణేశ్ అను వ్యక్తి మెదడువాపు వ్యాధితో బాధపడుతుండగా బుధవారం ఆదర్శ సోల్జర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 2000 ఆర్థికసాయం అందించారు. నాయకులు రమేశ్, రషీద్, ప్రవీణ్, శ్రీకాంత్, పోశ న్న, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

● **ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

కోరుట్ల: ప్లాస్టిక్‌ను నిషేదిస్తూ ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఆరో వార్డులో గల బీముని దుబ్బలో జరుగుతున్న వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా గణనాథునికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. మేరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వస్త్రముతో రూపొందించిన సుమారు 500 చేతి బ్యాగులను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, వార్డు కౌన్సిలర్ ఆడెపు కమల - మధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాటాడారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తిరస్కరించాలని సూచించారు. వస్త్రంతో తయారు చేసిన బ్యాగులను పంపిణీ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనూప్‌రావు, కౌన్సిలర్లు యాటం చిట్టీ, సునిల్, పవన్, గుండోజి మహేశ్వరి శ్రీనివాస్, చింతకింది లావణ్య రాము, మేరు సంఘం అధ్యక్షుడు మునుగాల శ్రీనివాస్, ఫయాం, కస్తూరి లక్ష్మీనారాయణ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేవుడి కృపతో సుఖశాంతులు వెల్లివిరియాలి

వినాయకుని కృపతో నియోజకవర్గ ప్రజల్లో సుఖశాంతులు మరింత వెల్లివిరియాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని 18వ వార్డులో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా గణనాథుని వద్ద ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడారు. ప్రజల సంక్షేమానికి తమ వంతుగా సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఆడెపు కమల, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు ఆడెపు మధుతో పాటు పలువురు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


18వ వార్డులో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల, తదితరులు

● **ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ**

పట్టణంలోని మున్సిపల్ వద్ద ప్రహరి నిర్మాణానికి బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు భూమిపూజ చేశారు. రూ. 2 లక్షల జనరల్ ఫండ్ నిధులను వెచ్చించి నూతన ప్రహరీ నిర్మాణం చేస్తున్నారు. ఈ మేరకు సంబంధిత పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కమిషనర్ వాణిరెడ్డితో పాటు పలువురు పాలకవర్గ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


గ్రీన్‌వింగ్స్ ఆధ్వర్యంలో చేతిసంచులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

● **వినాయక మండపంలో ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు**

మెట్‌పల్లి: పట్టణంలోని శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరా త్రోత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజ హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథునికి పలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభి షేకాలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసి న అన్నదానాన్ని ఎమ్మెల్యే సతీమణి సరోజ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు బీమనాతి సత్యనా రాయణ, వైద్యులు అమరేశ్వర్, ఆనంద్‌బాబు, శ్రీకాంత్, నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

● **ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**


సిరాజోద్దిన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల

కోరుట్లరూరల్: విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తేనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. బుధవారం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఇన్‌చార్జీ కార్యదర్శి సయ్యద్ సిరాజోద్దిన్ రిటైర్డ్ అవుతుండగా ఆయనను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఘనంగా సన్మానించారు. పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యదర్శిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సింగిరెడ్డి నారా యణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు అహ్మద్ అలీ, మచ్చ గోపి, ముత్యాల లస్మయ్య, అంజయ్య, వాసు, అజీం, శ్రీనివాస్, ఉదయ్, శంకరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో మున్సిపల్ సర్వసభ్య సమావేశం

కోరుట్ల: కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో బుధవారం మున్సిపల్ అత్యవసర సర్వసభ్య సమావేశం జరిగిందినట్లు సమాచారం. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముఖ్యఅతిథిగా వ్యవహరించగా మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ అధ్యక్షత వహించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా సమావేశంలో 16 అంశాలతో కూడిన ఏజెండాను ప్రవేశపెట్టినట్లు సమాచారం. వచ్చే బక్రీద్ పం డుగ సందర్భంగా మసీదుల మరమ్మతుల కోసం ,దోమల ని వారణకు ,మూత్రశాలల మరమ్మతులకు, గడిబురుజు వద్ద షీ టాయిలెట్స్ ఫ్లోరింగ్ నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తూ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు సమాచారం. మున్సి పల్ కమిషనర్ వాణిరెడ్డితో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సేవ చేసే ఉద్యోగులకు చిరకాల గుర్తింపు

● **మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి**

కథలాపూర్: ప్రజలకు సేవ చేసే చేసే ఉద్యోగులకు చిరకాల గుర్తింపు ఉంటుందని మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి పేర్కొన్నారు. బుధవారం కథలాపూర్ గుంటి పెరుమాళ్ల సన్నిధిలో ఎంపీడీఓ గంగుల భూమేశ్వర్ పదవీ విరమణ సన్మాన సభకు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సక్రమంగా నిర్వర్తించారన్నారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. వైస్ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి, డీపీఓ రాజన్న, ఎంపీడీఓ గీత, రాజు, విజయలక్ష్మీ, తహసీల్దార్ మధు, ఏపీఎం నరహరి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.


ఎంపీడీవో గంగుల భూమేశ్వర్‌ను సన్మానిస్తున్న బాపురెడ్డి

ఇంటర్వ్యూ



విస్తృతంగా పారిశుధ్య పనులు

రాజయ్య, కోరుట్ల సానిటరీ ఇన్స్‌పెక్టర్

ప్ర: పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణ ఎలా కొనసాగుతోంది..?

జ: పట్టణంలోని అన్ని వార్డుల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను చేపడుతున్నాం. కాలనీల్లో నీరు నిలువ ఉంచకుండా చర్యలు తీసుకుంటున్నాం. పారిశుద్యంపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం.

ప్ర: దోమల బెడద నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

జ: పట్టణంలోని ఆయా వార్డుల్లో దోమల బెడద ఉన్నట్లు గుర్తించాం. అయితే వాటి నివారణకు మురికి కాలువల్లో అయిల్ బాల్స్ వేసే పనులను ముమ్మరం చేస్తున్నాం. కాలనీల్లో పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు సూచిస్తున్నాం.

ప్ర: ప్లాస్టిక్ కవర్లను నియంత్రిస్తున్నారా..?

జ: పట్టణ ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వినియోగించవద్దని సూచిస్తున్నాం. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించాలని సూచిస్తున్నాం.

\- కోరుట్ల


వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

మేడిపల్లి: సీపీఎస్ విదానాన్ని రద్దు చేయాలని రెవెన్యూ ఉద్యోగులు డిప్యూటీ తహసీల్దార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు గణేష్, రాజయ్య, సంజీవ్, గంగరాం, అశోక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు సయ్యద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

బల్దియా వైస్ చైర్మన్ రాజీనామా..?

●సోషల్ మీడియాలో రాజీనామా లేఖ వైరల్ ● లేదంటూ సోషల్ మీడియాలోనే వైస్ చైర్మన్ వివరణ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాల బల్దియా వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్ ఈ నెల29న రాజీనామా చేసినట్లు రాసిన లేఖ ఒక రోజు ఆలస్యంగా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం ఆయన దృష్టికి వెళ్లడంతో తాను రాజీనామా చేయలేదని సోషల్ మీడి యాలోనే వివరణ ఇచ్చుకున్నారు. పట్టణంలోని 33వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి సిరాజొద్దీన్ మన్సూర్ కౌన్సిలర్‌గా గెలుపొందారు. బల్దియా చైర్‌పర్సన్ పదవి మహిళకు రిజర్వేషన్ కావడంతో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సోదరుడి సతీమణి విజయలక్ష్మిని చైర్మన్‌గా నియమితులయ్యారు. వైస్ చైర్మన్ పదవిని సిరాజొద్దీన్ మన్సూర్‌కు కట్టబెట్టారు. ఆయన కొంత కాలంగా అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం కూడా సాగింది. వైస్ చైర్మన్ పదవి దక్కినప్పటికీ ప్రధాన వేదికపై కుర్చీ లేకపోవడంతో గతంలో కొంత అసంతృప్తికి లోనయ్యారు. ఇటీవల బల్దియాలోనే విబేధాలు వచ్చినట్లు తెలిసింది. బక్రీద్ పండుగ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లలో వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో


సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ

వాటర్ ప్రూఫ్ టెంట్ వేయాలని పట్టుబట్టగా అందుకు అధికారులు సమ్మతించలేదు. చైర్మన్‌కు చెప్పుకున్నా ఫలితం లేకుండాపోయింది. దీనికితోడు ఇటీవల జగిత్యాల బల్దియా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. చైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్లు మట్టి విగ్రహాలు పట్టుకొని ఫొటోలు దిగారు. అందులో వైస్ చైర్మన్ గణపతి విగ్రహాన్ని పట్టుకోలేదు. కొందరు ఈ ఫొటోను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అప్పటి నుంచే కొంత అసంతృప్తిలో ఉన్న ఆయన తాజాగా బక్రీద్ సందర్భంగా టెంట్ విషయంలో కొంత అసహనానికి లోనయ్యారని ప్రచారం సాగుతోంది. దీంతో ఈ నెల 29న తన లెటర్ హెడ్‌పైనే కమిషనర్‌కు లేఖ రాశారు. 33వ కౌన్సిలర్ పదవితో పాటు వైస్ చైర్మన్ పదవికి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానని, దీనిని ఆమోదించాలంటూ ఆయన సంతకం చేసిన లేఖ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయింది. ఈ విషయం వైస్ చైర్మన్ దృష్టికి వెళ్లడంతో తన రాజీనామా గురించి వచ్చిన న్యూస్ అబద్ధమని, ఎవరో గ్రూప్‌లో వేశారని మన్సూర్ పోస్ట్ చేశారు. సోషల్ మీడియాలో రాజీనామా వ్యవహారం వైరల్ అవుతున్న విషయం ఎమ్మెల్యే జీవన్ రెడ్డి దృష్టికి వెళ్లింది. ఈ విషయంపై చైర్ పర్సన్‌తో మాట్లాడడంతో పాటు వైస్ చైర్మన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీనిపై వైస్ చైర్మన్ మన్సూర్‌ను వివరణ కోరేందుకు ఆంధ్రజ్యోతి ప్రయత్నించగా ఆయన ఫోన్‌కు స్పందించ లేదు.

గ్రామ తనిఖీల్లోని లోపాలపై చర్యలు చేపట్టాలి

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: గ్రామ తనిఖీల్లోని లోపాలపై చర్యలు తీసుకోవాలని, నివేదిక సమర్పించాలని ఇన్‌చార్జి జేసీ ముషారఫ్ ఫారూఖీ అన్నారు. బుధవారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేకాధికారులతో గ్రామ తనిఖీలపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. గ్రామ తనిఖీల ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందిలో చురుకుదనం వచ్చిందన్నారు. తనిఖీ రోజున ఉదయం 10 గంటల్లోపు ఎంపీడీవో, తహసీల్దార్, మండల ప్రత్యేకాధికారులు ఏ గ్రామానికి తనిఖీకి వెళ్తున్నారో షెడ్యూల్ సమర్పించాలన్నారు. వైద్యం, విద్య, అంగన్‌వాడీ, పెట్రోల్ బంక్, చౌక ధరల దుకాణాల్లో తనిఖీ చేపట్టాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్యాం ప్రకాశ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అరుణశ్రీ, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి కనకయ్య, ఏడీ హార్టికల్చర్ ప్రతాప్ సింగ్, బల్దియా కమిషనర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి జేసీ

గణపతి నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి


వినాయకుని వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్: గణపతి నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాపూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వ ర్యంలో వినాయకుడి వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శంకర్, వైస్ ఎంపీపీ గంగం మహేష్, అంబేద్కర్ యూత్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

జగిత్యాల మండలంలోని అంబారిపేట గ్రామంలో నిర్మించనున్న మిషన్‌భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగం మహేష్, సర్పంచ్ ఊరడి శ్రీనివాస్, ఏఈ షంషీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ముంబయిలో..

ముంబాయిలోని ఐరోలీ ప్రాంతంలో తెలుగు ప్రజల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల ప్రాంతానికి చెందిన తెలుగు ప్రజలు గణపతి బుధవారం ఉత్సవాలను ఘనంగా జరిపారు. అనంతరం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్వందుల నరేష్‌గౌడ్, పోతుగంటి నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని 8వ వార్డులో బుధవారం పారిశుధ్య సిబ్బంది ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీరఘు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. అనంతరం ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. పారిశుధ్య సిబ్బంది శారద, ఆనంద్, రాము, విజయ్, హరికృష్ణ, షమీ, గంగ నర్సయ్య, 8వ వార్డు నాయకులు విశ్వంభర్, వెంకట నారాయణ, ఉదయ్ పాల్గొన్నారు.

రాయికల్: మొక్కలను సంరక్షించడం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి నరేందర్‌రావు అన్నారు. రాయికల్ అయ్యప్ప దేవాలయంలో బుధవారం వృక్షప్రసాద వితరణలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు నాటడంతో సరిపోదని వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తురగ రాజరెడ్డి, డిప్యూటీ రేంజర్లు ఆనందం, నాగరాజు, బీట్ అధికారి రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్:హరితహారం కార్యక్రమంలో భాగంగా వాటర్‌డే సందర్భంగా బుధవారం మండలంలోని లచ్చక్కపేట, నగునూర్ గ్రామాల్లో తహసీల్దార్ వసంత, డీఎఫ్‌వో రమేష్ మొక్కలకు నీరుపోశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, సెక్షన్ అధికారి కాంతయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ రెడ్డి, ఏఈవో తదితరులు పాల్గొన్నారు.

బీర్‌పూర్: మొక్కల సంరక్షణ అందరి బాధ్యతని తహసీల్దార్ రాజేందర్ అన్నారు. బుధవారం కొల్వాయి, కండ్లపల్లి గ్రామాల్లో మొక్కలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ రాజేందర్, సూపరిండెంట్ వేణుమాదవ్ గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు.

రచయితల సంఘం కన్వీనర్‌గా అశోక్ కుమార్

జగిత్యాల టౌన్: తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా కన్వీనర్‌గా జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ వ్యాసకర్త, రచయిత హరి అశోక్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక రచయితల సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాయికల్‌లో షాట్‌ఫిలిం చిత్రీకరణ

రాయికల్: రాయికల్‌కు చెందిన బీజే ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాట్‌ఫిలిం చిత్రీకరణ బుధవారం రాయికల్ త్రికుటాలయంలో ప్రారంభమైంది. ముహుర్తపు సన్నివేశానికి ఎస్సై శివకృష్ణ క్లాప్ కొట్టారు. రాయికల్‌కు చెందిన సాయికుమార్ హిరోగా, అభిషేకం, మంగమ్మగారి మనవరాలు, తోడికోడళ్లు సీరియల్‌లల్లో నటించిన అనూష హిరోయిన్‌గా నటిస్తున్నారు. డైరెక్టర్‌గా విజయ్‌కుమార్, కెమెరామెన్‌గా గోపి వ్యవహరిస్తున్నారు. జగిత్యాలకు చెందిన వైద్యుడు వాసాల శ్రీధర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సర్పంచ్ తురగ రాజరెడ్డి, ఉపసర్పంచ్ మ్యాకల రమేష్, నటీనటులు కట్కుంరవి, యాచమనేని మొగిలి, నాని, రవి పాల్గొన్నారు.

పలువురికి సాహితీ పురస్కారాలు

జగిత్యాల అర్బన్: కాసుగంటి లక్ష్మీ నరసింమారావు బీఈడీ కళాశాల, తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పలువురిని సాహితీ పురస్కారాలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 1న స్థానిక ఎస్‌కెఎల్ఎన్ఆర్ బీఈడీ కళాశాల హాలులో నిర్వహించాచే కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు ఒకరి చొప్పున అవార్డు గ్రహీతలకు పురస్కారాలు అందజేయనున్నట్లు వివరించారు.

స్కౌట్స్‌తో క్రమశిక్షణ

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని కేజీఆర్ పబ్లిక్ స్కూల్‌లో జరుగుతున్న తృతీయ సోపాన్ స్కౌట్స్ క్యాంప్‌ను స్కౌట్స్ రాష్ట్ర కార్యదర్శి ఎ.చంద్రశేఖర్, అసిస్టెంట్ స్టేట్ సెక్రటరీ జాన్ సామ్యూల్, రాష్ట్ర ట్రెనింగ్ కార్యదర్శి భగవంతరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్కౌట్స్‌ను ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి స్కౌట్ క్రమ శిక్షణ అలవడుతుందన్నారు. ఎస్‌టీసీ కె.భగవంతరావు, ఉపాధ్యాక్షులు మధుసూదన్, ట్రస్మా అధ్యక్షులు క్యాతం గంగారెడ్డి, అసిస్టెంట్ జిల్లా కమిషనర్ బియ్యాల హరిచరణ్‌రావు, క్యాంప్ అఫీసర్ కె.రాంరెడ్డి, డీటీసీ షరీఫ్ అహ్మద్, పట్టం వెంకటేశ్వర్లు, చంద నాగరాజు, కె.గంగారెడ్డి, సదయ్య, నారాయణ, నూజెట్టి రవీంధర్‌నాథ్, భూమారెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

మట్టి గణపతులపై అవగాహన

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మట్టి గణపతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం శ్రీచైతన్య సీబీఎస్ఈ పాఠశాల ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. అనంతరం పాఠశాల కరస్పాడెంట్ క్యాతం గంగారెడ్డి మాట్లాడుతూ మట్టి గణపతులతో పర్యవరణానికి కలిగే లాభ, నష్టాల గురించి వివరించారు. పర్యవరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేపు డీఈవో కార్యాలయం ఎదుట ఆందోళన

జగిత్యాల అర్బన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో శుక్రవారం డీఈవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టనున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు తోట రాజేష్, టి.సత్తయ్య, డాక్టర్ టి.శ్రీనివాస్, ఎన్నం రాంరెడ్డి, జావిద్, డి.రవీందర్‌రెడ్డి, శంకర్‌బాబు, జుల్పికర్ అలీ తదితరులు పాల్గొన్నారు

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల టౌన్: ధర్మపురి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం వంట మనిషి రమాదేవి మృతికి కారకురాలైన ప్రిన్సిపాల్ రజితపై చర్యలు తీసుకోవాలని కేజీబీఎస్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు పద్మ డిమాండ్ చేశారు. బుధవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన సంఘం ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని సెప్టెంబర్ 6న నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. గొర్రె లక్ష్మి, కూర్మాచలం ఉమా మహేష్, సుదీర్, రాధ, లక్ష్మి, జలజ, వెంకటేష్, చిలుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో మహాబతుకమ్మకు ఏర్పాట్లు

జగిత్యాల టౌన్: రికార్డు స్థాయిలో మహాబతుకమ్మ సంబరాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి అమరదీప్‌గౌడ్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంపీ కవిత కార్యాలయంలో జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 26న హైదరాబాద్‌లోని గచ్చిబౌళి స్టేడియంలో 40వేల మంది మహిళలతో మహాబతుకమ్మ సంబరాలను నిర్వహించేందుకు తెలంగాణ జాగృతి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. జిల్లా నుంచి వేడుకలను 2వేల మంది మహిళలను తరలించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఇటీవల నియామకమైన జిల్లా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధికార ప్రతినిధి బైరం హరికిరణ్, నాయకులు శ్రీనివాసరావు, రాజేందర్, మిసాక్ అహ్మద్, మేకల ప్రవీణ్, నీలగిరి రాజేందర్ రావు, జెమున, యుగేందర్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణ ప్రణాళిక ఖరారు

జగిత్యాల అర్బన్: 2017-18 సంవత్సరానికి షెడ్యూల్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) వార్షిక రుణ ప్రణాళికను ఖరారు చేసింది. జిల్లాలోని అర్హులైన ఎస్టీ కులస్తులు సబ్సిడీ రుణాల కోసం టీఎస్‌వోబీఎంఎంఎస్.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా సెప్టెంబర్ 15వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

నిమజ్జనానికి తరలిన వినాయకుడు

రాయికల్: మండలంలోని ఆలూరు మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం వినాయక నిమజ్జనం నిర్వహించారు. ఐదు రోజుల పాటు విశేష పూజలు అందుకున్న వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం వినాయకుడిని పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ రాజన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా చిరంజీవులు

కరీంనగర్ టౌన్: శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా టి.చిరంజీవులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ మెట్రో పాలిటిన్ డెవలప్‌మెంట్ అథార్టీ కమిషనర్‌గా కొనసాగుతున్న చిరంజీవులును ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్‌గా ప్రభుత్వం నియమించడంతో ఆయన బుధవారం యూనివర్శిటీలో రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి నుంచి బాధ్యతలను స్వీకరించారు. అయితే మూడేళ్ళుగా ఇన్‌చార్జీ పాలన కొనసాగుతుండటంతో విద్యావేత్తలు, విద్యాభిమానులు, విద్యార్థులు పూర్తిస్థాయి వీసీని నియమించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మళ్ళీ ఇన్‌చార్జీ వీసీగా నియమించడంపై విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి వీసీ లేకపోవడంతో శాతవాహన యూనివర్సిటీలో అభివృద్ధి కుంటుపడుతుందని, కొత్త కోర్సుల ఏర్పాటు, ఖాళీల భర్తీ, ఇతర సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇన్‌చార్జీ వీసీగా బాధ్యతలను స్వీకరించిన చిరంజీవులను యూనివర్సిటీ రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి, ఇతర అధ్యాపకులు,ఉద్యోగులు కలిసి అభినందనలు తెలిపారు.

ఎరుకల యువకులు అన్నిరంగాల్లో ముందుకు సాగాలి

- ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్
- జిల్లా స్థాయి ఎరుకల కబడ్డీ పోటీలు ప్రారంభం



పోటీల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల

కరీంనగర్ స్పోర్ట్స్: ఎరుకల యువకులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ఎరుకల విద్యార్థి, యువజన సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి ఎరుకల యువకుల కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల గిరిజనుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి, అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. అనంతరం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఇల్లంకుంత జడ్పీటీసీ సిద్ధం వేణు,రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి, ఉపాధ్యక్షుడు తిరుపతి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సార్ల అంజనీ ప్రసాద్, రెవెల్లి అనిల్, కెమసారం అనిల్, బిజిలి జంపి, రవి, తిరుపతి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

టీచర్లు మందలించారని.. పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం:మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... కోజన్ కొత్తూర్ గ్రామానికి చెందిన తోట సాత్విక(14) అలియాస్ సోని అనువిద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. బుధవారం పాఠశాలకు వెళ్లిన సాత్వికను ఓ ప్రేమ వ్యవహారంపై సంబంధించి ముగ్గురు ఉపాధ్యాయులు ప్రశ్నించి మందలించినట్లు సమాచారం. దీంతో మనస్థాపం చెందిన సాత్విక సాయంత్రం ఇంటికి వచ్చి ఇంట్లోని దూలానికి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఎస్ఐ రామ్ నాయక్ సంఘ టన స్థలాన్ని సందర్శించి పరిశీలన జరిపారు. కాగా సాత్విక ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై పోలీ సులు ఆరా తీస్తున్నారు.



రోధిస్తున్న కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్లో మృతి చెందిన సాత్విక)

వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ దాడి

- ఇద్దరు విటులు, నిర్వాహకురాలి అరెస్టు

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో గల ఒక ఇంట్లో వ్యభిచారం నడిపిస్తున్నారనే సమాచారం మేరకు కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం దాడి చేసి ఇక నిర్వాహకురాలిని, ఒక యువతి, ఇద్దరు విటులనుఅదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో కాళిదాసు అనసూర్య యువతులను తీసుకొచ్చి వ్యభిచారం నడిపిస్తున్నారన్నసమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసింది. ఈ దాడిలో వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తికి చెందిన ఒక యువతితోపాటు ఎల్ఎండీ కాలనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎండీ నవీద్‌ఖాన్, కరీంనగర్‌లోని శేషమహల్‌కు చెందిన ఇమ్రాన్‌ఖాన్ అనే ఇద్దరు విటులు పట్టుబడ్డారు. ఈనలుగురిని కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పట్టుబడిన యువతికి కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం సధార్‌హోంకు తరలించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

చేయని నేరానికి దుబాయ్‌లో జైలు పాలు

- మూడేళ్లుగా జైలులోనే మగ్గుతున్న కన్నాపూర్‌వాసి
- క్షమాభిక్ష పెట్టాలంటూ కుటుంబ సభ్యుల వేడుకోలు
- దుబాయ్‌లో 803 మంది ఖైదీలకు క్షమాభిక్ష

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఉన్న ఊరిలో ఉపాధి తగ్గడం, కుటుంబ భారం పెరగడంతో స్థానికంగా ఆదాయ వనరులు పెంచుకునే అవకాశాలు లేక అప్పు చేసి దుబాయ్ వెళ్తే అక్కడ చేయని నేరానికి జైలులో పడ్డాడు. దాదాపు రెండేళ్లకు పైగా జైలు జీవితం గడుపుతున్నాడు. జగిత్యాల మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన మోటం నరేష్ ఆర్ఎంపీ వైద్యునిగా పనిచేస్తుంటారు. ఈయనకు భార్య లక్ష్మితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఊరిలోనే ఆర్ఎంపీ వైద్యునిగా పని చేసుకునే ఆయనకు ఉపాధి తగ్గుతూ వచ్చింది. కూతురు, కుమారుడు పెరిగి పెద్దవారు అవుతుండటంతో వేరే పని చేసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. అదే సమయంలో ఆయన అనారోగ్యం బారిన పడ్డాడు. పలుచోట్ల చికిత్సలు చేయించుకోవడంతో కాస్త మెరుగుపడింది. దీంతో ఆయన అప్పు చేసి దుబాయ్ వెళ్లాడు. కొన్నాళ్లకు అక్కడ అనారోగ్యం బారిన పడ్డాడు. ఇంటికి ఫోన్ చేసి గతంలో వాడిన మందులు పంపాలంటూ సూచించాడు. దీంతో ఆయన భార్య లక్ష్మి దుబాయ్‌కు మందులు పంపింది. ఎప్పటిలాగే మందులు వేసుకుంటుండగా, అక్కడ రవి అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు కాళ్ల నొప్పులు ఉన్నాయని, గోలీలు ఇవ్వాలంటూ పేర్కొనడంతో తన వద్ద ఉన్న గోలీలు ఇచ్చాడు. దానిని ఫోటోలు తీసి అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు నరేష్‌ను అరెస్టు చేసి డ్రగ్స్ అమ్ముతున్నావంటూ జైలులో పెట్టారు. దాదాపు రెండేళ్లుగా ఆయన అక్కడే జైలు జీవితం గడుపుతున్నారు. దీంతో ఆయనపై ఆధారపడిన కుటుంబసభ్యులు బిక్కుబిక్కుమంటున్నారు. అయితే నరేష్‌పై డ్రగ్స్ అమ్ముతున్న కేసు మోపడంతో అక్కడి కోర్టు నరేష్‌కు 24 ఏళ్ల జైలు శిక్ష వి. దించిందని ప్రవాస కార్మిక నాయకుడు కడార్ల రంజిత్ కుమార్ పేర్కొన్నారు. ఆయన ఇప్పట్లో వచ్చే అవకాశం లేకపోవడంతో భారత కౌన్సలేట్‌కు, ప్రధాన మంత్రికి కూడా విన్నపాలు చేశామని తెలిపారు. 2014, డిసెంబర్ 22 నుంచి భారత కౌన్సులేట్‌తో సంప్రదింపులు చేస్తున్నామని, అయినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. నిజానికి 2011లో ఖైదీల బదిలీ ఒప్పందం జరిగినప్పటికీ అది అమలుకు నోచుకోవడం లేదు. ఒక వేళ ఒప్పందం అమలైతే నరేష్‌ను హైదరాబాద్ జైలుకు తరలించే వెసులుబాటు ఉంటుంది. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ పట్ల తెలంగాణ ప్రభుత్వం మానవత్వంతో వ్యహరించాల్సిన అవసరం ఉంది. అబుదాబి ప్రెసిడెంట్ షేక్ ఖలీఫా బిన్ జాహెద్ అల్ నహియాన్ ఇటీవల ఈద్ అల్ ఆదా సందర్భాన్ని పురస్కరించుకుని 803 మంది ఖైదీలకు క్షమాభిక్ష అందించారు. వీరంతా జైలు శిక్ష అనుభవిస్తున్నవారు. ఆయా ఖైదీలకు సం బంధించి సెటిల్‌మెంట్లు, ఆర్థిక పరమైన విషయంపై ఖలీఫా వివిధ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు అందించారు. తెలిసో, తెలియక చేసిన తప్పులకు జైలు శిక్ష ఎదుర్కొంటున్న ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించడం వల్ల వారిలో మార్పు రావడంతో పాటు ఖైదీల కుటుంబాల్లో ఆనందం నింపాలనే ఆలోచనతో ఖలీఫా నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇందులో జగిత్యాల మండలంలోని కన్నాపూర్‌కు చెందిన మోటం నరేష్‌కు కూడా అవకాశం కల్పించాలని ఇండియన్ కౌన్సులేట్ అధికారి తగు చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ కోరుతున్నారు.



రోదిస్తున్న నరేష్ భార్యా పిల్లలు, తల్లి (ఇన్‌సెట్లో నరేష్)

వేర్వేరు ప్రాంతాల్లో ఉరేసుకొని ఇద్దరు ఆత్మహత్య

వీణవంక: మండంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి మధునయ్య (38) అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం...కొంతకాలంగా మధునయ్య కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఆసుపత్రికి వెళ్లిన తగ్గకపోవడంతో మనస్థాపానికి గురైన మధునయ్య ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దామోదర్‌రెడ్డి తెలిపారు.

చందుర్తిలో...

మండలంలోని జోగాపూర్ గ్రామంలో సంతానం కలగడం లేదని మనోవేదనకు గురైన ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కాదాసు కమలాకర్ (42) అనే వ్యక్తికి మొదటి భార్య చనిపోవడంతో కోరుట్ల మండలం కల్లూరుకు చెందిన పద్మ అనే మహిళతో రెండో వివాహం చేసుకున్నాడు. గతంలో కూడా పిల్లలు కలగడం లేదని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిన కమలాకర్ బుధవారం ఉదయం గ్రామశివారులోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఠాణా నుంచి దొంగ పరారీ

జగిత్యాల టౌన్ : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఓ దొంగ కళ్లుగప్పి పారిపోయినట్లు తెలిసింది. జంబిగద్దె ప్రాంతానికి చెందిన సదరు వ్యక్తి గతంలో ఓ బైక్ దొంగతనం కేసుతో పాటు, ఇటీవల పార్క్ దగ్గర దొంగతనం చేసినట్లు పోలీసులు సీసీ ఫుటేజీ ద్వారా ఆధారాలు సేకరించారు. ఆయనను అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా, పోలీసుల కళ్లుగప్పి పారిపోయినట్లు తెలిసింది. దీనిపై సీఐ ప్రకాష్‌ను వివరణ కోరగా అలాంటిదేమీ లేదు. దొంగ కాదు.. విచారణ కోసమే తీసుకువచ్చి వదిలిపెట్టామన్నారు.

పెంబట్లలో కలకలం

- దుబ్బరాజన్న ఆలయ ప్రధాన అర్చకుడు ఆత్మహత్యాయత్నం

సారంగాపూర్ : మండలంలోని పెంబట్లలో కలకలం రేగింది. గ్రామంలో ఉన్న దుబ్బరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకునిగా పనిచేస్తున్న శానకొండ కైలాసం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి అడ్డుకున్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శానకొండ కైలాసం చాలాకాలంగా శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకునిగా పని చేస్తున్నాడు. ఆయనకు ఆలయ సమీపంలోనే కొంతభూమి ఉంది. ఇటీవల ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కమిటీ నిర్ణయించగా, దేవాలయానికి ఎదురుగా ఉన్న కొంతభూమిని ఆలయ అభివృద్ధి కోసం ఉచితంగా ఇస్తానని ప్రధాన అర్చకుడైన శానకొండ కైలాసం ముందుకు వచ్చాడు. ఈమేరకు బుధవారం ఆ భూమిలో ఉన్న టేలాలను తొలగించే ప్రక్రియను గ్రామస్థులు చేపట్టారు. లీజుకు తీసుకున్నవారు కొంతగడువు కావాలని కైలాసంను కోరడంతో కొద్దిరోజులు ఆగాలంటూ గ్రామస్థులకు సూచించారు. దీంతో గ్రామస్థులకు, ఆలయ ప్రధాన అర్చకునికి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపం చెందిన ప్రధానఅర్చకుడు కైలాసం బుధవారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా, స్థానికులు గమనించి అడ్డుకున్నారు. ఈ సంఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆటో డ్రైవర్‌కు రెండున్నర నెలల జైలుశిక్ష

కరీంనగర్ క్రైం : మోతాదుకు మించి అధికంగా మద్యం సేవించి ఆటో నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన ఆటో డ్రైవర్‌కు రెండున్నర నెలల జైలు శిక్షను విధిస్తూ కరీంనగర్ కోర్టు బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. కరీంనగర్ ట్రాఫిక్ సీఐ ఎస్ సదానందం తెలిపిన వివరాల ప్రకారం....కరీంనగర్‌లోని కార్ఖనగడ్డ ప్రాంతానికి చెందిన షేక్ యూసుఫ్(28) కు రెండు నెలల 18 రోజుల జైలుశిక్షను విధిస్తూ క రీంనగర్ అడిషనల్ పిడిఎం కోర్టు జడ్జి ఏప్రదీప్ తీర్పు ను వెలువరించారు. కరీంనగర్‌లోని బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఏప్రిల్ నెలలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో షేక్ యూసుఫ్ మద్యం సేవించి ఆటో నడుపుతూ బ్రీత్‌ఎనలైజర్ పరీక్షలో 142 శాతం ఆల్కాహాల్ ఉన్నట్లు దొరికిపోయా డు. ఆ తరువాత అతనికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపరిచిన సందర్భంలో తను మద్యం సేవించలేదని యూసుఫ్ వాదించాడు. దీంతో కేసు వాయిదా నడిచింది. ఈకేసులో బుధవారం యూసు ఫ్ హాజరుకాగా వాదనల అనంతరం రెండునెలల 18 రోజుల జైలు శిక్షను విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించారు. ఇలాంటి కేసుల్లో ఇంత వరకు రెండున్నర నెలల శిక్షవిధించటం ఇదే మొదటిదని పోలీసులు తెలిపారు.

బీజేపీ పోరుబాట

● అర్హులందరికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్
● తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన




మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

డబుల్ బెడ్‌రూంల ఇళ్ల పథకం, దళితులకు మూడెకరాల భూమి అంశాలను భారతీయ జనతా పార్టీ పోరాట అస్త్రాలుగా ఎంచుకుంటున్నది. ఈ రెండు పథకాల అమలు తీరును ప్రశ్నిస్తూ ప్రజాందోళనలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయంగా బలోపేతం కావాలని వ్యూహం రూపొందించుకున్నది. ఇందులో భాగంగానే కరీంనగర్ జిల్లాశాఖ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో బుధవారం రామంచ నుంచి చిగురుమామిడి తహసీల్ కార్యాలయం వరకు 12 కిలోమీటర్ల పొడవునా పాదయాత్ర నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ పాదయాత్రను ప్రారంభించారు.

● డబుల్ బెడ్‌రూం ఇళ్లపై..

చిగురుమామిడి మండలం రామంచలో 460 కుటుంబాలుండగా, 40 ఇళ్లను మాత్రమే మంజూరు చేసి ఇప్పటి వరకు ఒక్క ఇంటిని కూడా నిర్మించకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఉపకులమైన మాస్టీ కులస్థులకు 40 ఇళ్ల కాలనీ మంజూరు చేస్తామని చెప్పి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కేవలం ఆరు ఇళ్లు కేటాయించారు. మిగతా 34 ఇళ్లు ఇతర కులాల వారికి మంజూరు చేయడంపై ఆ కులస్తులు ఆందోళనబాట పట్టారు. జిల్లా వ్యాప్తంగా 5,284 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు కాగా మూడున్నర సంవత్సరాల్లో కేవలం 279 ఇళ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారు. ఇందులో ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన చిన్నముల్కనూరులో 200 ఇళ్లను పూర్తి చేశారు. ఈ గ్రామంలో కూడా మరో 47 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉన్నది. మంజూరైన ఇళ్లలో ఒక శాతం కూడా పూర్తి కాలేని పరిస్థితి జిల్లాలో నెలకొని ఉన్నది. దీంతో జిల్లావ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది.

● గ్రామ గ్రామాన పాదయాత్రలు..

ఈ అసంతృప్తిని బీజేపీ అనుకూలంగా మలుచుకునేందుకు ఆందోళన కార్యక్రమంగా తీర్చిదిద్దాలని భావించి మహా పాదయాత్రకు రూపకల్పన చేసింది. రామంచ నుంచి రాష్ట్ర రాజధాని వరకు డబుల్ బెడ్‌రూంల ఉద్యమం అనే పేరిట ముందుకు తీసుకపోవాలని జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రణాళిక రూపొందించారు. పలు గ్రామాల నుంచి పాదయాత్రలు నిర్వహించి తహసీల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి అర్హులైన ప్రజలందరి నుంచి డబుల్ బెడ్‌రూంల ఇళ్ల కోసం దరఖాస్తులు సేకరించి తహసీల్దార్లకు అందించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. రామంచలో 200 మంది అర్హులు డబుల్ బెడ్‌రూంల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. రామంచ గ్రామస్థులతోపాటు బీజేపీ కార్యకర్తలు రామంచ నుంచి ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన చిన్నముల్కనూరు మీదుగా చిగురుమామిడి తహసీల్ కార్యాలయం వరకు 12 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. సుమారు 500 మంది ఈ యాత్రలో పాల్గొనగా ఇందులో అత్యధికులు మహిళలే కావడం విశేషం. పాదయాత్రలో ప్రధానంగా కేంద్రం రాష్ట్రానికి విడుదల చేస్తున్న నిధులు, వివిధ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి కేంద్రం 90 వేల ఇళ్ల నిర్మాణాల కోసం ఒక్కొక్క ఇంటికి లక్షా 60 వేల రూపాయల చొప్పున మంజూరు చేస్తే తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల మంజూరు చేయకుండా తన వంతు వాటాగా డబ్బు ఇవ్వకా డబుల్ బెడ్‌రూంల ఇళ్లు పూర్తికాకుండా చేస్తున్నదని ప్రజలకు నొక్కిచెప్పారు. రైతు సమన్వయ సంఘాల పేరిట టీఆర్ఎస్ వారితో కమిటీలు వేసి రైతులను భూముల విషయంలో బెదిరిస్తూ తమ చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి చూస్తున్నారని ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు.

● హామీలను విస్మరిస్తున్న ముఖ్యమంత్రి..

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

మహాపాదయాత్రను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆశచూపి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దాన్ని అమలు చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్రం 90 వేల ఇళ్లకు నిధులు విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలను మభ్యపెడుతున్నదని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా వారిని మరోసారి దగా చేసిందని అన్నారు. కేజీ టు పీజీ విద్య ఎక్కడా అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి దత్తత గ్రామాన్ని తమ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడానికి వెళ్తే అప్రజాస్వామికంగా దౌర్జన్యం చేశారన్నారు. దళితులకు డబుల్ బెడ్‌రూంల ఇళ్లేమోకాని కేసీఆర్ మాత్రం కరీంనగర్, గజ్వేల్, హైదరాబాద్‌లో మూడు ఇళ్లు నిర్మించుకొని ప్రజలకు మొండిచేయి చూపించారని ఆరోపించారు. నిరుద్యోగులందరికి కొలువులు ఇస్తామని చెప్పి తన కుటుంబంలోని నలుగురు మంత్రి పదవులు పొందారని ఎద్దేవా చేశారు.

● డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేంత వరకు పోరాడతాం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి: అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేంత వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని రామంచ నుంచి చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయం వరకు దాదాపు 12 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. రామంచకు చెందిన 200ల మంది డబుల్ బెడ్‌రూంల కోసం అర్జీలు పెట్టుకున్న దరఖాస్తులతో పాటు వినతిపత్రాన్ని తహసీల్దార్ గడ్డం సుధాకర్‌కు అందచేశారు. ఆయన మాట్లాడుతూ రామంచలోని దళిత ఉపకులమైన మాష్టి వారికి స్థానిక ఎమ్మెల్యే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామని హమీ ఇచ్చి నెలలు గడిచినా అమలు కాలేదన్నారు. గ్రామానికి మొదట్లో 40 ఇళ్లను మంజూరు చేస్తున్న ట్లు ప్రకటించి డ్రా పద్ధతి ద్వారా ఎస్సీలకు 5, ఎస్సీ లకు 5, మాష్టిన్‌లకు 13, ఎస్టీలకు 2, బీసీలకు 5, ఇతరులకు 2, ఒడ్డెరలకు 2, మరొకొన్ని ఇతరులకు కేటాయించినట్లు అనధికారికంగా ప్రకటించారే తప్ప పూర్తిస్థాయి నేటి వరకు అమలు కాకపోవడం శోచనీయమన్నారు. మాష్టిన్ కాలనీలో నివసిస్తున్న దాదాపు 150-200ల మందికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాద్యాక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొరివి వేణుగోపాల్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, హన్మండ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశం, జిల్లా దళిత మోర్చ అధ్యక్షుడు జేరిపోతుల శంకర్, రాష్ట్ర మహిళా మోర్చ కౌన్సిల్ సభ్యురాలు సుజాతరెడ్డి, రాష్ట్ర నాయకురాలు లక్కిరెడ్డి తిరుమల, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ బసీర్, బీజేపీ మండల అధ్యక్షుడు ముక్కెర సదానందం, దలిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మంద శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శ అచ్చర వీందర్, ఎంపీటీసీ జక్కుల-రవీందర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షరీఫ్, బండి యాదిరెడ్డి, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, విద్యాసాగర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్, మత్సకార్మిక సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూన శంకరయ్య, పైస మల్లయ్య, లక్ష్మణ్, అనిల్, డైఫ్ శ్రీను, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆశలు సజీవం...

● శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న వరద ఉధృతి
● 33.763 టీఎంసీలకు చేరుకున్న నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: వర ప్రదాయినిపై ఆశలు పెరుగుతున్నాయి. మొన్నటివరకు నీరు లేక వెలవెలబోయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం మెల్లమెల్లగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్ట్‌లోకి నీరు వచ్చి చేరుతోంది. మూడు రోజులుగా మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో బుధవారం ప్రాజెక్ట్‌లోకి 40 వేల క్యూసెక్కులకు పైగా నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్ట్ నీటిమట్టం 33.763 టీఎంసీలకు చేరుకుంది. బుధవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి 40,602 క్యూసెక్కుల వరద నీరు రాగా, ఉదయం 6 గంటలకు నీటిమట్టం 32.700 టీఎంసీ (1071.80 అడుగులు)గా ఉంది. మధ్యాహ్నం 11 గంటలకు ఇన్‌ఫ్లో 32,958 క్యూసెక్కులకు తగ్గింది. ఆ



శ్రీరాంసాగర్‌లో పెరిగిన నీటిమట్టం

తర్వాత కాస్త తగ్గి 30,216 క్యూసెక్కులకు పడిపోయింది. రాత్రి 6 గంటలకు ప్రాజెక్ట్‌లోకి 29,435 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. దీంతో ప్రాజెక్ట్‌లోకి 24 గంటల్లో నాలుగు టీఎంసీల నీటిమట్టం పెరిగింది. మంగళవారం రాత్రి ప్రాజెక్ట్ నీటిమట్టం 29.934 టీఎంసీలు ఉండగా, బుధవారం రాత్రి 6 గంటల వరకు 33.763 టీఎంసీలకు చేరుకుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీ(1091 అడుగులు)లు కాగా, బుధవారం రాత్రి వరకు 33.763 టీఎంసీ (1072.30 అడుగులు)గా ఉంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 35.465 టీఎంసీ(1073.10 అడుగులు)లుగా ఉంది. ఇప్పటివరకు ఈ సీజన్‌లో ప్రాజెక్ట్‌లోకి 28 టీఎంసీల నీరు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సంక్షేమంలో ముందుకు..

- సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రంలోనే గుర్తింపు
- పైలెట్ ప్రాజెక్ట్ కింద 100 శాతం గుడుంబా నిషేధం
- పునర్జీవ పథకానికి 10 రోజుల్లో భూ సేకరణ పూర్తి
- రాష్ట్రంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న ఉద్యమాల ఖిల్లా

జగిత్యాల జిల్లా సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందింది. అధికారులంతా కలిసికట్టుగా పని చేస్తూ జిల్లాను అగ్రగామిగా నిలుపుతున్నారు. జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ ఎ.శరత్, ఎస్పీగా అనంతశర్మలు బాధ్యతలు తీసుకుని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు పోతున్నారు.

- ఆంధ్రజ్యోతి, జగిత్యాల



జగిత్యాల జిల్లా కేంద్రం

స్వచ్ఛభారత్‌లో నెంబర్ వన్..

జగిత్యాల జిల్లాలో ఇంటింటికీ మరుగుదొడ్ల ను నిర్మించాలనే లక్ష్యంతో అధికార యంత్రాం గమంతా కలిసికట్టుగా పనిచేశారు. కలెక్టర్ శరత్ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి స్వచ్ఛ జగిత్యాల పేరుతో డిసెంబర్‌లో ఆరు గ్రామాల్లో 36 గంటల్లో 820 మరుగుదొడ్లు నిర్మించి చెంబు-ముంతకు స్వస్తి అనే నినాదం తీసుకు వచ్చారు. ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించు కోవాలంటూ విస్తృతంగా ప్రచారం చేశారు. గ్రామాల్లో పోస్టర్‌లు వేసి అవగాహన పెం చారు. దీంతో ఒక ఉద్యమంలా మరుగుదొడ్ల నిర్మాణం సాగింది. జిల్లాలో 56,997 మరుగుదొడ్లు నిర్మించి రాష్ట్రంలో స్వచ్ఛ జగిత్యాలగా గుర్తింపు పొందారు. దీంతో కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా ప్రకటించింది. దీనికి తోడు స్వచ్ఛభారత్ మిషన్ అవార్డుకు ఎంపిక కాగా, ఆగస్టు 15న జిల్లా కలెక్టర్ శరత్ అవార్డు తీసుకున్నారు.

ఎస్సెస్సీ ఫలితాల్లో ఆల్‌టైమ్ రికార్డు

జగిత్యాల జిల్లా ఎస్సెస్సీ ఫలితాల్లో ఆల్ టైమ్ రికార్డు సృష్టించింది. జిల్లా యంత్రాంగ మంతా శ్రమించి రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలిపారు. కలెక్టర్ శరత్ రెండవ ప్రాధాన్యతా అంశంగా పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత కోసం 'ఉత్తేజం' అనే కార్యక్రమానికి శ్రీకా రం చుట్టారు. స్వయంగా జిల్లా కలెక్టర్ రోజుకు రెండు, మూడు ప్రభుత్వ పాఠశాలలను పరిశీ లిస్తూ ఉపాధ్యాయులు లేని చోట ఉపాధ్యా యులను నియమించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు అల్పాహారం పెట్టించారు. ఇందుకోసం ఆయనే నిధులు కేటాయించారు. పరీక్షల సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులెవరూ సెలవుపెట్టకుండా చూశా రు. ఉపాధ్యాయులు, అధికారుల కృషితో పదో తరగతిలో 97.35 శాతం ఉత్తీర్ణత సాధించి జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.

పైలెట్ ప్రాజెక్ట్ కింద గుడుంబా నిషేధం

గుడుంబాను పూర్తిగా అరికట్టాలని తెలం గాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా, జగిత్యాల జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్ కింద తీసుకుని 100 శాతం గుడుంబాను నిషేధిం చారు. జిల్లాలో 334 గ్రామాలు ఉండగా, 75 గ్రామాల్లో నాటుసారా తయారు చేసి విక్రయి స్తుండేవారు. జిల్లా ఎక్సైజ్ అధికారులు గ్రామా లవారిగా వారి వివరాలు సేకరించారు. జిల్లాలో 159 మంది గుడుంబా విక్రయిస్తున్నారని గుర్తించి వారిని మాన్పించారు. వారికి పునరా వాసం కింద ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయిం చగా, ఇప్పటి వరకు 124 మందికి ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించారు.

సాదా బైనామాల్లో ప్రథమస్థానం

జిల్లాలో 67,256 సాదాబైనామా దర ఖాస్తులు రాగా, అధికారులు 49,694 పరిష్క రించి రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా నిలిచారు. మొత్తం వచ్చిన దరఖాస్తుల్లో రాష్ట్రంలోని 30 జిల్లాల్లో పరిష్కరించినవాటితో పోల్చి చూస్తే జగిత్యాల జిల్లాలో ఎక్కువ సమస్యల పరిష్కా రం (73.81 శాతం) లభించడంతో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానం దక్కించుకుం ది. 13బి అప్‌లోడ్ చేయడంలో 92.55 శాతంతో రికార్డులోకి ఎక్కింది.

చేనేత లక్ష్మిలో...

చేనేత లక్ష్మి పథకంలో కూడా జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. జగిత్యాల జిల్లాకు వెయ్యి మందిని సభ్యులుగా చేర్చాలని లక్ష్యంగా పెట్టారు. ఇప్పటివరకు 18 మండలాలు, జగిత్యాల ఆర్డీవో కార్యాలయం, మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం కలుపుకుని 565 మందిని సభ్యులుగా చేర్చగా, ఇంకా 435 మంది చేర్చాల్సి ఉంది. ఎక్కడా లేని విధంగా 565 మంది సభ్యులుగా చేర్చి జగిత్యాల జిల్లా అగ్రస్థానంలో నిలిచింది.

10 రోజుల్లో 39 ఎకరాల భూ సేకరణ

రాష్ట్రంలో చాలా చోట్ల ప్రాజెక్టుల నిర్మాణానికి అనేక అవాంతరాలు ఎదురవుతుంటే.. జగిత్యా ల జిల్లా అధికారులు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవం పథకం కింద పంపుహౌస్‌ల నిర్మాణానికి 10 రోజుల్లోనే 39 ఎకరాల భూ సేకరణ చేసి రికార్డు సృష్టించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని పని పూర్తి చేయిం చారు. జగిత్యాల ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్, మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీలు రైతులతో మాట్లాడి 10 రోజుల్లోనే 59 మంది రైతుల నుంచి 39 ఎకరాల భూ మిని సేకరించి రికార్డు సృష్టించడంతో పాటు మంత్రి హరీష్ రావు అభినందనలు అందు కున్నారు.

రికార్డుల శుద్ధీకరణలో..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసు కున్న రికార్డుల శుద్ధీకరణలో కూడా జగిత్యాల జిల్లా అధికారులకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. శుద్ధీకరణలో 3,92,771 పొరపాట్లను గుర్తిం చారు. తక్షణ సవరణల్లో భాగంగా 77,300 పరిష్కరించారు. ఇప్పటికే 13,950 మంది రైతులను విచారించి సంతకాలు సేకరించారు. రికార్డుల శుద్ధీకరణలో ఆర్డీవో జి.నరేందర్ ఆగస్టు 15న రాష్ట్ర ఉత్తమ అధికారిగా ఎంపికవ డంతో పాటు అవార్డు కూడా తీసుకున్నారు.

వరిధాన్యం కొనుగోళ్లలో టాప్

యాసంగి వరిధాన్యం కొనుగోళ్లలో జగిత్యాల జిల్లా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుకు కూడా ఎన్నికైంది. జగిత్యాల జిల్లాలో 334 గ్రామ పంచాయతీలు ఉండగా, 313 చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. రోజువారీగా మానిటరింగ్ చేసేందుకు ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేశారు. 8 మందిని నియమించి ప్రత్యేకంగా కంప్యూటర్లను ఏర్పాటు చేసి కొనుగోళ్లలో వేగం పెంచారు. సీజన్‌లో 3,92,306 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగో లు చేసి తెలంగాణలోనే రికార్డు సృష్టించారు. ఇందుకు కలెక్టర్ శరత్‌కు అవార్డు దక్కింది.

రాష్ట్రంలోనే అత్యధికంగా పెన్షన్‌లు

తెలంగాణ ప్రభుత్వం వృద్ధులు, విక లాంగులతో పాటు బీడీ కార్మికులకు ఆసరా పథకంలో భాగంగా పెన్షన్ అందిస్తుండగా, జ గిత్యాల జిల్లా ఈ సంక్షేమ పథకంలో అగ్రగా మిగా నిలిచింది. 18 మండలాలు, మూడు మున్సిపాలిటీలను కలిపి జిల్లాలో అత్యధికంగా 2,08,558 వివిధ రకాల పింఛన్లు తీసుకుం టున్నారు. ఇందులో ఏ జిల్లాలో లేని విధంగా అత్యధికంగా 88,253 మంది బీడీ కార్మికులే ఇక్కడ పెన్షన్ పొందుతున్నారు.

సబ్సిడీ గొర్రెల అందజేతలో..

లబ్ధిదారులకు గొర్రెలు అందజేయడంలో జిల్లా మొదటి స్థానంలో ఉంది. జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ అశోక్‌రాజ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 5,250 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

అధికారుల భాగస్వామ్యంతోనే ముందంజ

డాక్టర్ ఎ.శరత్, జిల్లా కలెక్టర్, జగిత్యాల



అధికారుల భాగస్వామ్యంతో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోంది. అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయడం వల్లే సంక్షే మ పథకాల అమలులో జగిత్యాలకు రాష్ట్రంలో నే గుర్తింపు వచ్చింది. వ్యక్తిగత మరుగుదొడ్లు, పదవ తరగతి ఫలితాలు, గుడుంబా నిషేధం, సాదా బైనామాలు, రికార్డుల శుద్ధీకరణ, వరి ధాన్యం కొనుగోళ్లలో నెంబర్ వన్‌గా నిలిచాం.

సమష్టి కృషితోనే విజయాలు


ముషారఫ్ ఫారూఖీ, ఇన్‌ఛార్జి జేసీ, జగిత్యాల



జగిత్యాల జిల్లాలో సమిష్టి కృషి వల్ల సత్ఫలితాలు వస్తున్నాయి. కలెక్టర్ శరత్ చొరవ తీసుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయం చేయడం వల్ల జగిత్యాల జిల్లా సంక్షేమ పథకాల్లో ముందంజలో ఉంది. ఏ పథకమైనా విజయవంతం కావాలంటే అన్ని శాఖల అధికారులు చొరవ తీసుకుంటేనే సాధ్యమవుతుంది.

ఉద్యోగుల సహకారం వల్లే..

డాక్టర్ గంటా నరేందర్, ఆర్డీవో, జగిత్యాల



కింది స్థాయి ఉద్యోగుల సహకా రం వల్లే జిల్లా సంక్షేమ పథకాల్లో ప్రథమ స్థానంలో నిలుస్తోంది. జిల్లా కలెక్టర్ శరత్ అన్ని శాఖల పని తీరుపై నిత్యం మానిటరింగ్ చేయ డంతో పాటు ఎప్పటికప్పుడు సూచ నలు చేయగా సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి.

ధర్మపురి వద్ద గోదావరికి పెరిగిన వరద

ధర్మపురి: ధర్మపురి వద్ద గోదావరి వరద ఉధృతి బుధవారం పెరిగింది. చిన్న గద్దె శివుడు, మంచి నీటిబావి, గోదావరి ఆది పుష్కరాల సందర్భంగా నిర్మించిన శుద్ధజల బావులు నీటిలో మునిగిపోయాయి. ఉదయం నిర్మల్ జిల్లా కడెం-నారాయణరెడ్డి ప్రాజెక్టు గేట్లు తెరచి 5,200 క్యూసెక్కుల నీరు గోదావరిలోకి విడుదల చేశారు. దీనికి తోడు నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులు, కాలువల ద్వారా ప్రవహించిన నీటితో కలిసి మొత్తం నదిలో 8 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగు తోంది. ధర్మపురి మండలంలోని రాయపట్నం, బూరుగుపల్లె, తిమ్మాపూర్, ధర్మపురి గ్రామా ల వరకు ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ చేరుకుంది. ధర్మపురి మహాలక్ష్మి, సోమవి హార్, మంగళిగడ్డ పుష్కర స్నానఘట్టాలను ఆనుకుని బ్యాక్‌వాటర్ చేరింది. గోదావరి నదిలో భక్తులు స్నానాలు చేసేందుకు, బట్టల ఉతకడం కోసం బండరాళ్లు కూడా కనిపిం చడం లేదు. మరో వారం రోజుల్లో భారీ వ ర్షాలు కురిసి నదీ నీటి ప్రవాహం వేగంగా కొ నసాగితే ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ఎగువ భాగం లో ఉన్న సత్యవతి, బ్రహ్మగుండం పైన నుం చి దమ్మన్నపేట వరకు నీరు చేరే అవకాశం ఉంది. రాయపట్నం వద్ద పాత వంతెన పూర్తి గా మునిగిపోయింది. ఆ వంతెన ఆనవాళ్లు కనిపించకుండా పోయినా పైనుంచి మాత్రం నాలుగు అడుగుల నీరు ప్రవహిస్తోంది.



ధర్మపురి వద్ద స్నానఘట్టాలను ఆనుకుని గోదావరి ప్రవాహం

ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

తహసీల్దార్ నవీన్‌కుమార్, ధర్మపురి సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ రామక్రిష్ణ గోదావరి వరద ఉధృతిపై సమీక్షించారు. ఆర్‌ఐ రంగా రావు వీఆర్వోలు స్వామి, సత్తయ్య ద్వారా వర ద పరిస్థితి గురించి సమాచారం సేకరించి ఉన్నతాధికారులకు పంపించారు.

గోదావరి నదీ తీరాన గల ధర్మపురి, తి మ్మాపూర్, బూరుగుపల్లె, రాయపట్నంతో పాటు దమ్మన్నపేట, రాజారం, జైనా, దొంతా పూర్, ఆరెపల్లి గ్రామాల ప్రజలను అప్రమ త్తం చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15.3 టీఎంసీలకు పైగా నీరు ఉంది.

పెరుగుతున్న ఉల్లి ధర..

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఉల్లి ఘాటె క్కింది. మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుం డటంతో వారం, పది రోజులుగా జగిత్యాలకు దిగుమతులు నిలిచిపోయాయి. దీంతో ఉల్లి ధర కిలోకు రూ.26కు చేరింది. మహారాష్ట్ర లోని నాగ్‌పూర్ ప్రాంతం నుంచి రోజుకు రెండు లారీలు జగిత్యాలకు వస్తుంటాయి. ఇటీవల మహారాష్ట్రలో భారీ వర్షాలు కురియ డం వల్ల వారం, పది రోజులుగా రవాణా నిలిచిపోయింది. ఉల్లిగడ్డ కొరత ఏర్పడటంతో వ్యాపారులు ధరలు పెంచుతున్నారు. ప్రస్తు తం హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో ఉల్లి ధర కిలోకు రూ.26 ఉండగా, రిటేల్‌లో కొందరు కిలోకు రూ.30 చొప్పున విక్రయిస్తున్నారు. ఇక్కడ పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నా ఉల్లి సాగు అంతంత మాత్రమే. కొద్దిరోజుల వరకు కిలో ఉల్లి ధర రూ.10 నుంచి రూ.15 ఉండగా, ఇప్పుడు రూ.25కు చేరుకోవడంతో సామాన్యుడు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ధర పెరగడంతో కొనుగోళ్లు కూడా బాగా తగ్గిపోయాయి. ధర మరింత పెరుగుతుందో నని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



రవాణా లేక ధరలు పెరిగాయి

ఎర్ర గంగసాగర్, వ్యాపారి



సరుకు రవాణా లేకపోవడంతోనే ఉల్లి ధర పెరిగింది. మన ప్రాంతానికి మహారాష్ట్ర నుంచే ఉల్లి దిగుమతి అవు తుంది. అక్కడ వర్షాలు కురియడం వల్ల రాకపోకలు సాగడం లేదు. దీంతో వారం, పది రోజులుగా ఉల్లి పంట రావడం లేదు.

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా..!

● జిల్లాలో ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు

● వైవిధ్యంగా విగ్రహాల ఏర్పాటు

వినాయక నవరాత్రోత్సవాలను జిల్లా ప్రజలు వైభవంగా జరుపుకుంటున్నారు. జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల్లో వైవిధ్యమైన విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. గ్రామగ్రామాన గణపతులను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పలుచోట్ల అన్నదానాలు, దీపార్చన, కుంకుమ పూజలు నిర్వహించారు.



మెట్‌పల్లిలో బీబీ యూత్ వినాయకుడు



మెట్‌పల్లిలో వైఎస్‌ప వినాయకుడు



ఇబ్రహీంపట్నం గంగపుత్ర చైతన్య యూత్



ఇబ్రహీంపట్నం గుడేటి కాపు సంఘం



మల్యాలలో బోనంతో...



కోరుట్లలో శాంతియూత్



బీర్‌పూర్ మండలంలో గణనాథుడు...



రాయికల్‌లో వినాయకుడు



సారంగాపూర్‌లో గణపతి



మొగిలిపేటలో ప్రభుత్వ పాఠశాల వద్ద..



కతలాపూర్ మండలం గంభీర్‌పూర్‌లో



మెట్‌పల్లిలో గంగపుత్ర సంఘం...



మల్లాపూర్‌లో అఫీషియల్ యూత్



కథలాపూర్ మండలం సిరికొండలో..





కోరుట్లలో విజేత యూత్



కోరుట్లలో కాముని పెంట యూత్




కోరుట్ల మండలం ఎకీన్‌పూర్‌లో చైతన్యయూత్...



మల్యాలలో డోలు వాయిస్తూ....



జగిత్యాల మండలంల్లో ...



కోరుట్ల మండలం మాదాపూర్ ఆదర్శ యూత్



కోరుట్లలో నవతరం ఫ్రెండ్స్ యూత్



జగిత్యాలలోని పోచమ్మ వాడలో ఆకట్టుకుంటున్న చిట్టి గణపతి



కొడిమ్యాల మండలం పూడూర్‌లో వినాయకుడు



కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌లో...



మెట్‌పల్లిలో గూండ్ల సంఘం...



మెట్‌పల్లిలో బంటుపేట వినాయకుడు



జగిత్యాలలోని పోచమ్మవాడలో మేదరి సంఘం ఆధ్వర్యంలో..



మెట్‌పల్లిలో హిందూసేన...



జగిత్యాల మండలంలో



మెట్‌పల్లిలో సుభాష్‌యూత్



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేలపైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



